వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 238 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఫిబ్రవరి 2025 | వెల : రూ 10/-



## కుంభమేళాలో హరహరమహదేవ్

- భారీగా తరలివచ్చిన భక్తజనం
- చివరిరోజు..శివరాత్రి కావడంతో పుణ్యస్నానాలు

ప్రయాగ్‌రాజ్,
ప్రయాగ్‌రాజ్‌లో అత్యంత వైభవంగా మొదలైన మహాకుంభమేళాకు చివరి రోజు కావడంతో లక్షలాదిగా భక్తులు తరలివస్తున్నారు. మహాశివరాత్రి కావడంతో భక్తులు పుణ్యస్నానాలకు పోటెత్తారు. పుణ్యతిథి కావడంతో భారీగా భక్తుల తరలివచ్చారు. జనవరి 13న మొదలైన ఈ ఆధ్యాత్మిక వేడుక ఇక ముగియనుంది. ఈక్రమంలో బుధవారం మహా శివరాత్రి పర్వదినం త

-మిగతా 2 లో



# మెట్రో విస్తరణకు నిధులివ్వండి

ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి

- హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కు అనుమతి ఇవ్వండి
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ కు నిధులు ఇవ్వండి
- రీజినల్ రింగ్ రైల్... డ్రైపోర్ట్‌లు మంజూరు చేయండి
- సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతించండి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



న్యూఢిల్లీ,
హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్

-మిగతా 2 లో




## దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం

- సుప్రీంలో కేసుపై స్పందించిన కేంద్రం
- అది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదన్న కేంద్రం
- కేవలం ఆరేళ్ల నిషేధం సరిపోతందని నివేదిక

న్యూఢిల్లీ,
వివిధ కేసుల్లో దోషులుగా తేలిన నేతలపై జీవిత కాల నిషేధాన్ని విధించాలన్న అభ్యర్థను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసులో సదరు వ్యక్తిపై ఆరేళ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుందని తెలిపింది. ఓ వ్యక్తిపై జీవిత కాల నిషేధం అనేది కఠినతరమని పేర్కొంది. అయితే రాజకీయ నేతలపై జీవిత కాల నిషేధం ఎన్నేళ్లు అనే దానిపై నిర్ణయాధికారం పార్లమెంట్‌దేనని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఖరాకండిగా తేల్చి చెప్పింది. దోషులుగా రుజువు అయితే

-మిగతా 2 లో



## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల

- మొత్తం 18,180 మందికి రూ. 6వేల చొప్పున జమ

హైదరాబాద్,
తెలంగాణలో ఉపాధి కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసింది ప్రభుత్వం. ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ

-మిగతా 2 లో





## నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

- ఏడు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ ఏర్పాట్లు

హైదరాబాద్,
తెలంగాణలో 27న జరుగనున్న గ్రాడ్యుయేట్, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఈ ఎన్నికలు జరుగతనున్నాయి. 7 ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది ఎన్నికల సంఘం. ఈ క్రమంలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి,

-మిగతా 2 లో

## దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినం



- జ్యోతిర్లింగ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు
- ఉజ్జయినిలో సీఎం మోహన్ యాదవ్ దంపతుల పూజలు
- గోరఖ్‌పూర్‌లో యోగి ఆదిత్యానాథ్ ప్రత్యేక పూజలు

న్యూఢిల్లీ,
దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు మహా వేడుకగా జరుపుకున్నారు. దేశంలోని అన్ని శైవాలయాలు, జ్యోతిర్లింగాలు.. శివ భక్తులతో నిండిపోయాయి. తెల్లవారుజాము నుంచే ప్రధాన ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

-మిగతా 2 లో



## ఫార్మసీ రంగంలో అంతర్జాతీయ స్థాయికి హైదరాబాద్

- లైఫ్‌సైన్సెస్, ఫార్మాస్యూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో ముందంజ
- డ్రగ్స్, ఫార్మాస్యూటికల్స్ ఉత్పత్తిలో మూడో స్థానంలో భారత్
- బయో ఏషియా సదస్సు ముగింపు కార్యక్రమంలో కిషన్ రెడ్డి

హైదరాబాద్,
హైదరాబాద్ ముత్యాల నగరంగానే కాకుండా, ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు హబ్‌గా ఖ్యాతికెక్కిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.22వ ఎడిషన్ బయో ఆసియా-2025 లాంటి గ్లోబల్ ఈవెంట్స్ నగర వేదికగా జరగడం, హెల్త్‌కేర్ రంగంలోని సాంకేతికత, సుస్థిరమైన పద్ధతుల గురించి చర్చించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బుధవారం బయో ఏషియా-2025 సదస్సు ముగింపు కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

-మిగతా 2 లో

# దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం



దేశ నిర్మాణంలో దక్షిణాది రాష్ట్రాలదే ప్రధాన పాత్ర

- జీడీపిలో 5.2 శాతం కంటే ఎక్కువ వాటా ఇక్కడి నుంచే..
- తమిళనాడు సీఎం స్టాలిన్ కు మద్దతు
- డీలిమిటేషన్ పేరుతో నియోజవర్గాల కుదింపు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,
నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపాదికన నియోజకవర్గాలను పునర్విభజించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలంగాణతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళలకు

-మిగతా 2 లో

# రాజ్యసభ బరిలో కేజ్రీవాల్

-పంజాబ్ నుంచి నామినేట్ అయ్యే ఛాన్స్
-జోరుగా మీడియా కథనాలు...కొట్టి పారేసిన ఆప్



**న్యూఢిల్లీ,**
ఢిల్లీలో అధికారం కోల్పోవడంతో ఆప్ అధినేత కేజ్రీవాల్ రాజకీయంగా బలంగా మారేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకు పార్లమెంట్‌ను వేదిక చేసుకునే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం సాగుతోంది. ఢిల్లీలో ఇప్పటికిప్పుడు చేసేదేమీ లేదు. పంజాబ్ సిఎం అవుతారంటూ ఇటీవల కొన్ని కథనాలు వచ్చాయి. అయితే అలాంటి సాహసం చేసి పార్టీ పరువును తీసుకునే ప్రయత్నం చేయకపోవచ్చు. మోడీని ఢీకొనాలంటే పార్లమెంటులో ఉండాలన్న యోచనలో ఉండివుండవచ్చు. ఈ క్రమంలో ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇక పార్లమెంట్‌లో అడుగుపెట్టనున్నారన్న ప్రచారం ఒకటి చక్కర్లుకొడుతోంది. పార్టీలో తాజా పరిణామాలతో ఈ ప్రచారం జోరందుకుంది. ఆయనను త్వరలోనే రాజ్యసభకు పంపించేందుకు ఆప్ ముమ్మర సన్నాహాలు చేస్తున్నట్లు కథనాలు వెలువడు తున్నాయి. అయితే, వీటిని పార్టీ తోసిపుచ్చింది.ప్రస్తుతం రాజ్యసభలో ఉన్న ఆప్ ఎంపీ సంజీవ్ అరోఢాను పార్టీ పంజాబ్ ఉప ఎన్నికల బరిలో నిలబెట్టింది. త్వరలో జరగబోయే లూధియానా వెస్ట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిగా సంజీవ్ పేరును ఖరారు చేస్తూ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీంతో కేజ్రీవాల్ పార్లమెంట్ ప్రవేశంపై వార్తలు గుప్పుమన్నాయి. సంజీవ్ అరోఢా 2022లో పంజాబ్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయన పదవీకాలం 2028లో ముగియనుంది. కాగా.. లూధియానా వెస్ట్ నుంచి ఎన్నికైన ఆప్ ఎమ్మెల్యే గుర్‌ప్రీత్ గోగి గత నెల మరణించడంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో పార్టీ సంజీవ్‌ను బరిలోకి దించింది. ఉప ఎన్నికల్లో ఆయన గెలుపొందే అవకాశాలు ఎక్కువే ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఆయన ఎమ్మెల్యేగా గెలిచి, ఆ పదవిలో కొనసాగాలనుకుంటే.. రాజ్యసభ సభ్యత్వాన్ని ఖాళీ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పెద్దల సభలో ఖాళీ అయ్యే ఆ స్థానానికి కేజీవ్రాల్‌ను పంపించాలని ఆప్ భావిస్తున్నట్లు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి.అయితే, ఈ ప్రచారాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ ఖండించింది. అవన్నీ వదంతులేనని ఆప్ పంజాబ్ విభాగ అధికార ప్రతినిధి జగ్తర్ సింగ్ వెల్లడించారు. కేజీవ్రాల్‌ను రాజ్యసభకు పంపించే అంశంపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా ఈ ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఇక, ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన పార్టీ అధినేత కేజీవ్రాల్ కూడా ఓడిపోయారు. ఆయన పోటీ చేసిన న్యూఢిల్లీ శాసనసభ నియోజకవర్గం నుంచి భాజపా నేత పర్వేశ్‌వర్మ విజయం సాధించారు. ప్రస్తుతం ఢిల్లీ అసెంబ్లీలో మాజీ సీఎం ఆతిశీ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. ఈక్రమంలో పార్లమెంటులో ఉండడమే శ్రేయస్కరమని కేజ్రీవాల్ భావిస్తున్నారు. లేకుంటే పార్టీని కాపాడుకోవడం కష్టం కావచ్చు.

## ఐదు రోజులుగా కొనసాగుతున్న రెస్క్యూ పనులు

-బాధితులను బయటకు తీసుకొచ్చేందుకు శ్రమిస్తున్న 11 సంస్థలు



**మహబూబ్‌నగర్,**
టన్నెల్‌లో చిక్కుకున్న 8మందిని కాపాడేందుకు ఎన్నో ప్రయత్నాలు సాగుతున్నాయి. షిఫ్టుకి వందమందికి పైగా పనిచేస్తున్నారు. నాలుగు రోజులుగా నిరంతరాయంగా పనులు కొనసాగుతున్నాయి. అందర్నీ సజీవంగా తీసుకొచ్చేందుకు 11 సంస్థలు శ్రమిస్తున్నాయి. గంటలు గడుస్తున్న కొద్దీ టెన్షన్ పెరిగిపోతున్న నేపథ్యంలో.. వీలైనంత త్వరగా లోపలికి చేరుకునేందుకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా రెస్క్యూ సిబ్బందికి టీబీఎం చాలెంజింగ్‌గా మారింది. ప్రమాదం జరిగిన దగ్గర టీబీఎం ముక్కలై దాని విడిభాగాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. దీంతో అక్కడ రెస్క్యూ చేయాలంటే చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఓవైపు బురద, ఇంకోవైపు సీపేజ్ వాటర్, మరోవైపు టీబీఎం ముక్కలతో అత్యంత ప్రతికూల పరిస్థితులు కనిపిస్తున్నాయి. గ్యాస్ కట్టర్లను ఉపయోగించి తీసేసే ప్రక్రియను జరపాలన్నా.. ఉబికి వస్తున్న నీరు ప్రతిబంధకంగా మారింది. ఇక రెస్క్యూ ఆపరేషన్లో ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ పాలుపంచుకుంటున్నాయి. జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ర్యాట్ హోల్ మైనర్స్, సింగరేణి, హైడ్రా టన్నెల్ ఎక్స్‌పర్ట్స్ మరికొన్ని కంపెనీలు తమ సేవలను అందిస్తున్నాయి. మొత్తం 11 ఏజెన్సీలు నిరంతరం కోఆర్డినేషన్ చేసుకుంటూ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు

## మహాశివరాత్రి రోజు విషాదం

-గోదావరిలో స్నానానికి దిగి ఐదుగురుల గల్లంతు



**కాకినాడ,**
మహాశివరాత్రి రోజు తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడిలో విషాదం చోటుచేసుకుంది. గోదావరిలో స్నానానికి దిగి ఐదుగురు యువకులు మృతిచెందారు. మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 11 మంది యువకులు గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లారు. నదిలో లోతుగా ఉన్న ప్రదేశాన్ని గుర్తించకపోవడంతో వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగిపోయారు. ఈ క్రమంలో ఒకరినొకరు రక్షించుకునే ప్రయత్నంలో ఆ ఐదుగురూ గల్లంతై ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతులు టి.పవన్ (17), పి. దుర్గాప్రసాద్ (19), పి.సాయి కృష్ణ (19), ఎ. పవన్ (19), జి.ఆకాశ్ (19)గా గుర్తించారు. వీరంతా కొవ్వూరు, తాళ్లపూడి, రాజమహేంద్రవరంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు. యువకులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో విషాదఛాయలు అలముకున్నాయి. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవకుమార్ గాలింపు చర్యలను పర్యవేక్షించారు.

## బంగారం కోసం వృద్ధురాలు హత్య

-ఇంట్లోని బావిలోనే శవం పడవేసిన దుర్మార్గులు



**వికారాబాద్,**
డబ్బు, బంగారం కోసం దుండగులు ఎంతటి దానికైనా తెగిస్తున్నారు. వృద్ధులు, పెద్దలు, చిన్న పిల్లలు అని తేడా లేకుండా చంపేస్తున్నారు. విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. తాజాగా.. బంగారం కోసం ఓ వృద్ధురాలిని హత్య చేసిన ఘటన వికారాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వికారాబాద్ జిల్లా కోట్పల్లి మండలం కోట్ మర్పల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం ఓ వృద్ధురాలిని అదే గ్రామానికి చెందిన కొందరు దుండగులు హత మార్చారు. అర్ధరాత్రి సమయంలో వినోద అనే వృద్ధురాలిని చంపేసి.. ఆమె ఇంట్లోనే ఉన్న బావిలో పడేశారు. అదే గ్రామానికి చెందిన రాజు, నర్సింలు, షఫీయుద్దీన్ ఈ ముగ్గురు కలిసి అర్ధరాత్రి ఇంట్లో చొరబడి బీరువాలో ఉన్న బంగారం.. 21,000 నగదు ఎత్తుకెళ్లే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో వృద్ధురాలు నిద్రలో నుంచి లేచి ఆ ముగ్గురిని చూసి అరిచింది. తాము చోరీ చేసిన విషయాలు బయటకు చెప్తుందని భావించి ముగ్గురు కలిసి వృద్ధురాలిని చంపేసి ఇంట్లోనే ఉన్న బావిలో గుర్తు పట్టకుండా పడేశారు. అంతేకాకుండా.. వారి ఆనవాళ్లు తెలియకూడదని ఇంట్లో ఉన్న బీరువాను తగలబెట్టేశారు. అదే గ్రామానికి చెందిన స్థానికులు.. ఈ ముగ్గురు వినోద ఇంటి చుట్టూ అర్ధరాత్రి తిరగడం చూసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో.. పోలీసులు చాలా చకచక్యంగా ముగ్గురును అరెస్ట్ చేసి విచారించగా వృద్ధురాలి వినోదను తామే డబ్బు, బంగారం కోసం హత్య చేసినట్టు ఒప్పుకున్నారు.

# వేములవాడలో శివరాత్రి సందడి


-భారీగా తరలివచ్చిన భక్తజనం
-స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన బండి
-రాజన్న సేవలో ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్



**వేములవాడ,**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోడె మొక్కులు సమర్పించుకుని.. రాజన్న దర్శనం చేసుకున్నారు. శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. రాజన్న దర్శనం అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ 'మహా శివరాత్రి సందర్భంగా రాజన్నను దర్శనం చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. దక్షిణ కాశీగా పిలువబడే రాజన్న ఆలయానికి వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి కూడా భక్తులు వస్తున్నారు. రాజన్న ఆలయం మోస్ట్ పవర్ ఫుల్. దేశ ప్రధాని వేములవాడ రాజన్నను దర్శనం చేసుకున్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ఒక చర్చ కొనసాగుతుంది. ప్రధాని దర్శనం నుండి దేశ ప్రజలు కూడా వేములవాడకి వెళ్లానుకుంటు న్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఈఓ, సిబ్బంది, సేవ సంస్థలను అభినందిస్తు న్నాను. ఇదే స్ఫూర్తితో చివరివరకు భక్తులకు సౌకర్యాలు కొనసాగించాలని సూచించారు. వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులు ప్రధాన ఆలయంలో గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. దాంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అర్ధరాత్రి నుంచే క్యూలో 6 గంటల పాటు వేచి ఉన్నప్పటికీ దర్శనం కాలేదని, ప్రధాన ఆలయంలోకి అనుమతించలేదని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కాకుండానే శిఖర దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. వీఐపీలు, అధికారులు అధిక సంఖ్యలో బంధువులకు నేరుగా దర్శనం చేయిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలను అందించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వారి దివేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇవో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వారి దివేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## రాష్ట్రంలో దంచికొడుతున్న ఎండలు..

-భద్రాచలంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు



**హైదరాబాద్**
రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతున్నాయి. రాత్రి వేళలో చల్లటి గాలులు వీస్తున్నప్పటికీ.. ఉదయం 9 గంటల తర్వాత ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది. మధ్యాహ్నం సమయంలో గాలిలో తేమ తగ్గడంతో ఉక్కపోత వాతావరణం నెలకొంటుంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 35 నుంచి 38 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. బుధవారం భద్రాచలం జిల్లా భద్రాచలంలో అత్యధికంగా 38.3 గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అదే విధంగా మంచిర్యాల జిల్లా ఖాసీపేటలో, ములుగు జిల్లా గోవిందరావుపేట, నిజామాబాద్ జిల్లా మంచిప్పలో 38.2 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే ఐదు రోజుల్లో రాష్ట్రంలో ఎలాంటి హీట్ వేవ్స్ వచ్చే అవకాశం లేదని, ఉష్ణోగ్రతలు సాధారణంగానే ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో 33 నుంచి 35 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర, తూర్పు జిల్లాల్లో 35 నుంచి 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉంటాయని, ఉదయం సమయంలో ఆహ్లాదకర వాతావరణం ఉంటుందన్నారు.

## తమిళనాడులో వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమే



**న్యూఢిల్లీ,**
కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమిళనాడు లోని స్టాలిన్ సర్కారు పై నిప్పులు చెరిగారు. బుధవారం ఆ రాష్ట్రంలోని కోయంబత్తూరు, తిరువన్నమలై, రామనాథపురం జిల్లా కేంద్రాల్లో బీజేపీ కార్యాలయాలను ప్రారంభించిన అనంతరం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా మాట్లాడారు. డీఎంకే అవినీతి పార్టీ అని, అవినీతిపరులంతా ఆ పార్టీలోనే ఉన్నారని విమర్శించారు.అవినీతి కేసుల్లో డీఎంకే నేతలు మాస్టర్ డిగ్రీలు చదివారని అమిత్ షా మండిపడ్డారు. వాళ్ల నాయకుల్లో ఒకరు క్యాష్ ఫర్ జాబ్స్ కేసులో, మరొకరు మనీ లాండరింగ్, అక్రమ ఇసుక తవ్వకం కేసులో, ఇంకొకరు ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఉన్నారని చెప్పారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు నిధులు ఇవ్వడం లేదని సీఎం స్టాలిన్ చేసిన ఆరోపణలను కూడా షా ఖండించారు. గత ఐదేళ్లలో తమిళనాడుకు కేంద్రం ఐదు లక్షల కోట్లు ఇచ్చిందని చెప్పారు. తమిళనాడులో అవినీతిని అంతమొందించడమే బీజేపీ లక్ష్యమని షా వ్యాఖ్యానించారు. 2026లో జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏదే విజయమని, ఇక్కడ ఎన్డీఏ సర్కారు కొలువుదీరుతుందని జోష్యం చెప్పారు. జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని రాష్ట్రం నుంచి పారదోలాలని అన్నారు.

# మెట్రో విస్తరణకు నిధులివ్వండి

(మొదటి తరువాయి)

నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతిం చాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్‌ఆర్‌ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్‌ఆర్‌ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు.

## కుంభమేళాలో హరహరమహాదేవ్

(మొదటి తరువాయి)

సందర్భంగా భక్తులు తరలివచ్చారు. 'హర హర మహాదేవ్' నామస్మరణలతో త్రివేణీ సంగమం ఘాట్లు మార్మోగాయి. ఇప్పటివరకు 64 కోట్ల మంది భక్తులు వచ్చినట్లు రాష్ట్రప్రభుత్వం పేర్కొంది. ఈ కుంభమేళాలో నేడు చివరి అమృత్ స్నానం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అధికారులు భక్తులకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. భద్రతా నియమాలు పాటించి తమతో సహకరించాలని కోరారు. ఇక, ఈ ఏర్పాట్లను గోరఖ్‌నాథ్ కంట్రోల్ రూమ్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు. ఇదిలాఉండగా.. కొన్నిరోజుల క్రితం మౌని అమావాస్య, వసంత పంచమి వంటి ముఖ్యమైన రోజుల్లో భక్తులు పెద్దఎత్తున పోటెత్తడంతో ప్రయాగ్‌రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350 కి.మీ. పొడవునా వాహనాలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈసారి భక్తులు ట్రాఫిక్‌లో చిక్కుకుపోకుండా ఉండేందుకు కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్ గా అధికారులు ప్రకటించారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి దీన్ని అమలుచేశారు. స్థానికుల కోసం నిత్యావసర సరకులు తీసుకొచ్చే వాహనాలను మాత్రమే అనుమతించారు. కుంభమేళా ముగిశాక భక్తులు క్షేమంగా తిరుగు పయనం అయ్యేలా ప్రయాగ్‌రాజ్ నుంచి దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు బుధవారం 350 రైళ్లను రైల్వేశాఖ నడుపుతోంది. జనవరి 13న ప్రారంభమైన ఈ కుంభమేళా దాదాపు 45 రోజులుగా కొనసాగుతోంది. ఇప్పటికే రికార్డ్ స్థాయిలో 63.36 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్సవంగా కుంభమేళా నిలిచింది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం దగ్గర కోట్లాది మంది భక్తులంతా పుణ్యస్నానాలు ఆచరించారు. ఇదిలా ఉంటే ఈ కుంభమేళాకు యూపీ ప్రభుత్వం ప్రగడ్బందీగా ఏర్పాట్లు చేసింది. తాత్కాలిక గుడారాలు, టాయిలెట్లు ఏర్పాటు చేసింది. అలాగే ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసింది. ఇక తప్పిపోయిన వారి సమాచారం తెలియజేసేందుకు 24 గంటలు సేవా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా వైద్య సౌకర్యాలు కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఇక ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ఈ కుంభమేళా జరుగుతుంది. అయితే ఈసారి ఊహించని రీతిలో భక్తులు రావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పెట్రోల్, ఆహార కొరత ఏర్పడింది. ఇక జనవరి 26న మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 30 మందికి పైగా మరణించగా, 60 మందికి పైగా గాయపడ్డారు. ఇక న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో కూడా మరో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు అంటూ ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఇక ప్రతిపక్షాల విమర్శలను యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తిప్పికొట్టారు.

## దక్షిణాది రాష్ట్రాలకు 6తీరని అన్యాయం

(మొదటి తరువాయి)

శాపంగా పరిణమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యమాల్లో వ్యక్తం చేసిన ఆందోళనలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ తెలిపారు. దేశ సంక్షేమం కోసం జనాభా నియంత్రణను ఒక యజ్ఞంలా భావించి, దాన్ని విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శిక్షించాలని చూస్తోందా అని కేటీఆర్ ప్రశ్నించారు. 'జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషిని పట్టించుకోకుండా, కేవలం జనాభా ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడం ప్రజాస్వామ్యానికి, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం' అని ఆయన మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ నిర్మాణంలో అందించిన సహకారాన్ని ఎవరూ కాదనలేరని ఆయన అన్నారు. '1951లో దక్షిణాది రాష్ట్రాల జనాభా వాటా 26.2 శాతం ఉండగా, 2022 నాటికి అది 19.8 శాతానికి పడిపోయింది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి ఉత్తర రాష్ట్రాల జనాభా వాటా 39.1 శాతం నుంచి 43.2 శాతానికి పెరిగింది. ఈ పరిస్థితుల్లో జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను నిర్ణయిస్తే, ఉత్తరప్రదేశ్ మరియు బిహార్‌లకు కలిపి 222 సీట్లు వస్తాయి, అయితే ఐదు దక్షిణాది రాష్ట్రాలకు కలిపి కేవలం 165 సీట్లు మాత్రమే లభిస్తాయి' అని కేటీఆర్ వివరించారు. 'దక్షిణాది రాష్ట్రాలు ఆర్థిక వృద్ధి, మానవ అభివృద్ధి సూచికలు, జనాభా నియంత్రణ వంటి అన్ని రంగాల్లో ఉత్తర రాష్ట్రాల కంటే గణనీయంగా మెరుగైన పనితీరు కనబరిచాయి. అలాంటి రాష్ట్రాలను శిక్షించి, వెనుకబడిన రాష్ట్రాలను ప్రోత్సహించడం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకం' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా కంటే ఆర్థిక సహకారాన్ని ప్రాతిపాదికగా తీసుకోవాలని కేటీఆర్ ప్రతిపాదించారు. 'తెలంగాణ జనాభా దేశ జనాభాలో కేవలం 2.8 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5.2 శాతం కంటే ఎక్కువ సహకారం అందిస్తోంది. ఇదే విధంగా దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు అపారమైన సహకారం అందిస్తున్నాయి. కాబట్టి నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి' అని కేటీఆర్ సూచించారు.

## ఫార్మసీరంగంలో అంతర్జాతీయ స్థాయికి హైదరాబాద్

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా వివిధ రంగాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో భారతదేశం విశేషమైన పురోగతి సాధిస్తోందని చెప్పారు. డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు మందులు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ప్రపంచ అవసరాల్లో 60 శాతానికి పైగా వ్యాక్సిన్లు, 20 శాతం జెనరిక్ మందులను భారత్ నుంచే సరఫరా చేస్తున్నామని చెప్పారు. పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయిందన్నారు. 2014లో 15 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2024లో ఇది 27.85 బిలియన్ డాలర్లకు పెరిగిందని అన్నారు. భారత్‌లో ఫార్మా ఉత్పత్తులతోపాటు వివిధ రంగాల్లోనూ ఎగుమతులు పెరిగాయని చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంపై కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తంలో పెట్టుబబడులు పెడుతున్న కారణంగానే.. ఈ మార్పులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలో వస్తున్న ఆర్థిక సంస్కరణల కారణంగా.. భారతదేశం ఇటీవలే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. సమీప భవిష్యత్తులోనే మూడో స్థానానికి ఎగబాకుందనే విశ్వాసం తమకుందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి ఫలితంగా.. రక్షణ రంగంలో దిగుమతులు చేసుకునే పరిస్థితి నుంచి టాప్ -25 ఎగుమతుల దేశాల జాబితాలో చేరాం. 2014లో ఒక్క మొబైల్‌ఫోన్ కూడా ఎగుమతి చేయలేని పరిస్థితి నుంచి.. ఇప్పుడు రూ.1.28 లక్షల కోట్ల విలువైన మొబైల్‌ఫోన్లను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. రానున్న రెండేళ్లలో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నాం. 2030 నాటికి ఏకంగా 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం. 2047కల్లా భారత్ 18 వేల డాలర్ల తలసరి ఆదాయంతో 30 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, వేగంగా సమర్థవంతంగా పథకాల అమలు, యువశక్తి సామర్థ్యం, వివిధ రంగాల్లో నిపుణులు, పారిశ్రామికవేత్తలందరి కృషికారణంగానే ప్రగతి సాధిస్తున్నాం. 2014కు ముందు 'ఫియర్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 2014 తర్వాత 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా దేశం పరివర్తనం చెందింది. ఇదంతా కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల కారణంగానే సాధ్యమైంది.

## దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం

(మొదటి తరువాయి)

జీవితకాల నిషేధాన్ని విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కేంద్రం తన అభిప్రాయాన్ని వివరిస్తూ.. సుప్రీంకోర్టులో బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు కోరింది. ఆ క్రమంలో సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం తాజాగా తన అభిప్రాయాన్ని వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసింది.

## నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

(మొదటి తరువాయి)

కలెక్టర్ ఇలా త్రిపాఠి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఇలా త్రిపాఠి. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పాత 3 జిల్లాలు, కొత్తగా ఏర్పడ్డ 12 జిల్లాల అధికారుల కోఆర్డినేషన్ బాగుందని.. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేస్తామని అన్నారు. సుమారు రెండు వేల మంది సిబ్బందితో ఎన్నికలు నిర్వహణ జరుగుతుందని అన్నారు త్రిపాఠి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉండగా.. 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ క్యామ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తామని అన్నారు. దాదాపు 1100 మందిని ఎన్నికల నిర్వహణ కోసం కేవలం పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేశామని అన్నారు. విద్యావంతులైన ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు త్రిపాఠి. ఇలా త్రిపాఠితో పాటు పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడూతూ.. దాదాపు వేయి మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. డిస్టిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో వెళ్లేటప్పటి నుంచి తిరిగి రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే వరకు పోలీసుల భద్రత ఉంటుందని అన్నారు. వాహనం వెంట సెక్యూరిటీ కూడా నల్లగొండ జిల్లా పోలీసులే ఉంటారని.. బయటి జిల్లాల నుంచి బ్యాలెట్ పేపర్లను తరలించేటప్పుడు జిపిఎస్ సిస్టం పరిశీలిస్తూ సెక్యూరిటీ ద్వారా తీసుకొస్తామని తెలిపారు. పోలింగ్ అనంతరం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు సంబంధించిన అన్ని బ్యాలెట్ బాక్సులను నల్లగొండలోని రిసెప్షన్ సెంటర్‌కు తీసుకొస్తామని.. ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన స్టాం÷-రగ్ రూమ్‌ల్లో పొలిటికల్ ప్రజాప్రతినిధుల సమక్షంలో భద్రపరుస్తామని అన్నారు. స్టాం÷-రగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని అన్నారు ఎస్పీ శరత్ చంద్ర పవార్.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల

(మొదటి తరువాయి)

భరోసా కింద నిధులు జమ అయ్యాయి. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులను జమ చేసింది. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ అయ్యాయి. అయితే ఆ తర్వాత మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇంది రమ్మ ఆత్మీయ భరోసా నిలిచిపోయింది. కానీ.. ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. మంత్రి వినతిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించింది సర్కార్. 66,640 మంది కూలీల ఖాతాల్లో రూ.39.74 కోట్లు జమ అయ్యాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు రూ.50.65 కోట్లను తెలంగాణ ప్రభుత్వం చెల్లించింది. ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించనుంది సర్కార్. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దదిక్కుగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉపాధి కూలీలకు ఆర్థిక చేయుత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఒక సీజన్‌కు 6000 రూపాయలు చొప్పున కూలీలకు భరోసా కల్పిస్తోంది. డీబీటీ పద్ధతిలో ఉపాధి కూలీల ఖాతాల్లోకి నేరుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం జమ చేస్తోంది.

## దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినం

(మొదటి తరువాయి)

వారణాసి, ఉజ్జయిని, సోమ్‌నాథ్ వంటి ప్రధాన శైవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోరక్‌పూర్‌లో సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రత్యేక పూజలు చేశారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ దంపతులు ఉజ్జయినిలోని మహాకాలేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజులు, అభిషేకాలు చేశారు. ఆ ఆలయంలో ఇవాళ తెల్లవారుజామున భస్మహారతి నిర్వహించారు. ఆ తర్వాత మహాకాలుడిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వారణాసిలోని కాశీ విశ్వనాథుడికి ఇవాళ ఉదయం ప్రత్యేక హారతి ఇచ్చారు. కాశీలో వేల సంఖ్యలో భక్తులు విశ్వనాథుడి దర్శనం కోసం ఎదురుచూస్తున్నారు. సుమారు అయిదు కిలోమీటర్ల మేర అక్కడ భక్తులు క్యూ కట్టనట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద భక్తులు పవిత్ర స్నానాలు చేశారు. ఢిల్లీలోని గౌరీశంకర్ ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. హరిద్వార్‌లోని ధాకేశ్వర్ మహాదేవ్ ఆలయం వద్ద భక్తులు భారీ క్యూలైన్ కట్టారు. మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్ ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో త్రినేత్రుడి దర్శనం చేసుకుంటున్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు లక్షల సంఖ్యలో హాజరయ్యారు. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్‌లో ఉన్న జ్యోతిర్లింగ క్షేత్రమైన బాబా బైద్యనాథ్ ఆలయంలో కూడా భక్తులు కిటకిటలాడిపోయారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేరళలోని కొచ్చిలో ఉన్న అలువ మహాదేవ్ ఆలయానికి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# సంపాదకీయం

## యూఎస్ ఎయిడ్ అసలు కథ !

భారత ఎన్నికలలో ఓటర్లు ఎక్కువగా పాల్గొనేలా ప్రోత్సాహక చర్యలు తీసుకొనేందుకు అమెరికా ప్రభుత్వ ఆధ్వర్యాన నడిచే ఏజన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ (యూఎస్ఎయిడ్) సంస్థ 21 మిలియన్ డాలర్లు (రు.182 కోట్లు) మంజూరు చేసింది. దీన్ని జో బైడెన్ సర్కార్ కేటాయిస్తే డోనాల్డ్ ట్రంప్ సర్కార్ ఆ నిర్ణయాన్ని 90 రోజుల పాటు స్థంభింపచేస్తూ జనవరి 20న ఆదేశాలు జారీ చేశారు. నిజానికి ఈ మొత్తాన్నే కాదు, ప్రపంచమంతటా వివిధ దేశాలకు ఇస్తున్న మొత్తాలపై ఈ నిర్ణయం జరిగింది. ఈ సొమ్మును గతంలో ఇచ్చారా, రాబోయే రోజుల్లో ఖర్చుచేసేందుకు మంజూరు చేశారా, విడుదల చేశారా లేదా అన్నది స్పష్టం కావాల్సి ఉంది. బిజెపి నేతలు అమిత్ మాలవీయ, రాజీవ్ చంద్రశేఖర్‌ల స్పందన చూస్తే ఈ మొత్తం ఖర్చు చేసినట్లుగా అర్థం అవుతున్నది. " ఓటర్లు బారులు తీరేందుకు 21 మిలియన్ డాలర్లా ? ఇది కచ్చితంగా భారత్ ఎన్నికల ప్రక్రియలో విదేశీ జోక్యమే. దీన్నుంచి ఎవరు లబ్ది పొందారు ? అధికారపక్షమైతే కచ్చితంగా కాదు " అని అమిత్ మాలవీయ చెప్పారు. ఆయన పరోక్షంగా కాంగ్రెస్ లబ్దిపొందినట్లు ఆరోపించారు. ఈ మాత్రం అర్థం చేసుకోలేనంత అమాయకంగా మన జనాలు ఉన్నారా ?ప్రజాస్వామ్యాలను బలహీనపరచటం, జోక్యం చేసుకోవటానికి ఇది నిదర్శనం అని మాజీ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ప్రకటించారు. ఒక వైపు ప్రజాస్వామిక విలువల గురించి చర్చ చేస్తూ మరోవైపు నిర్లజ్జగా ప్రజాస్వామిక దేశాలను బలహీనపరిచేందుకు పూనుకోవడం దిగ్భ్రాంతి కలిగిస్తున్నదన్నారు. దీని మీద కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి వివరణ ఇవ్వలేదు. శుక్రవారం నాడు విదేశాంగశాఖ ప్రతినిధి మాట్లాడుతూ తామీ సమాచారాన్ని చూశామని, సహజంగానే ఇది ఎంతో ఆందోళన కలిగిస్తుందని, భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం గురించి ఆందోళనకు దారి తీసిందని చెప్పారు. సంబంధిత శాఖలు, ఏజన్సీలు దీని గురించి చూస్తున్నాయి, ఈ దశలో బహిరంగంగా ప్రకటించటం తొందరపాటు అవుతుంది, తరువాత చెబుతాం ఆయన అన్నారు. నిజానికి ఇంత స్వల్ప మొత్తంతో ప్రభావితమై ఒక రాష్ట్రం లేదా దేశంలో ఓటర్లు కుప్పలు తెప్పలుగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓట్లు వేస్తారా ? ఒక్కో ఎంపీ అభ్యర్థి వంద కోట్లు, ఎంఎల్ఏ అభ్యర్థి పాతిక కోట్ల రూపాయల వరకు ఖర్చు పెడుతున్న భారతావనిలో%8%.ఏ మూలన చీమ చిటుక్కుమన్నా పసిగట్టే అమెరికన్లకు ఇంత చిన్న విషయం తెలియదా ? తామిచ్చే 182 కోట్లతో ఓటర్లు బారులు తీరతారా ? సాక్షాత్తూ అమెరికా ప్రభుత్వం వెల్లడించిన ఈ అంశం మీడియాలో చర్చకు దారితీసింది. వాస్తవాలను వెల్లడించేవరకు ఇది చర్చలో ఉంటుంది. సూది కోసం సోదికి పోతే పాత భాగోతాలన్నీ బయటపడినట్లు ఈ వ్యవహారంలో ఎంత పాత్ర ఉందో తెలియదు గానీ అమెరికాలో స్థిరపడిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వీణారెడ్డి అనే ఆమె 2021 ఆగస్టు నుంచి 2024 జూలై వరకు అమెరికా సాయ ఏజన్సీ భారత డైరెక్టర్‌గా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఎవరినో గెలిపించేందుకు ప్రయత్నించారని తాను ఊహిస్తున్నట్లు ట్రంప్ ఒక సాధారణ వ్యాఖ్య చేశాడు. 2014కు ముందు పెద్ద మొత్తంలో అమెరికా సాయం వచ్చిందని, తాము అధికారంలోకి వచ్చాక నామమాత్రమని బిజెపి పెద్దలు చెబుతున్నారు. అదే నిజమైతే ఆ సొమ్మును మోడీ గెలుపుకోసం వినియోగించినట్లు ఎందుకు భావించకూడదు ? ఒక వేళ కాంగ్రెస్ కోసం ఖర్చు చేసి ఉంటే పదేండ్ల నుంచి బిజెపి పాలకులు నిజాల నిగ్గుతేల్చకుండా ఎందుకు మిన్నకున్నారు? బిజెపి మాజీ ఎంపీ మహేష్ జత్మలానీ%8% వీణారెడ్డి గురించి ఒక ట్వీట్ చేశారు. ఎన్నికలు ముగిసిన తరువాత ఆమె అమెరికా వెళ్లారని, ఇక్కడ ఉంటే దర్యాప్తు సంస్థలు ఈ సొమ్ము గురించి ప్రశ్నించి ఉండేవారని చెప్పారు. తప్పించుకుపోయారన్న అర్థం దీని వెనుక ఉంది. అమెరికాలో ఉంటే మాత్రం మన కేంద్ర ప్రభుత్వానికి అడిగే అవకాశం లేదా ? యూఎస్ఎయిడ్ ప్రభుత్వ సంస్థ, అందువల్ల వివరాలు ఇవ్వాలని నేరుగా మన ప్రభుత్వమే ఈ పాటికే ఎందుకు అడగలేదు ? జనానికి చెవుల్లో పూలు పెడుతున్నట్లుగా ఉంది. అమెరికా ప్రభుత్వ సమాచారాన్ని ఉటంకించిన ఇండియా టుడే వార్త ప్రకారం వీణా రెడ్డి హయాంలో మన దేశానికి అమెరికా సాయం రు.720 కోట్ల నుంచి 2022లో రు.2,500 కోట్లకు పెరిగినట్లు, 2023లో రు.1,515 కోట్లు, 2024లో రు.1,304 కోట్లు వచ్చాయి. ఈ సొమ్మును దేనికి ఖర్చు చేశారో నిగ్గుతేల్చాల్సింది పోయి, కాంగ్రెస్ మీద, మరొక పార్టీ మీద నిందలు వేస్తే కుదురుతుందా ? ఓటర్లను పెద్ద ఎత్తున రప్పించేందుకు ఇచ్చినట్లు చెబుతున్న 21మిలియన్ డాలర్లు(రూ.182 కోట్లు) అమెరికా కేంద్రంగా పని చేస్తున్న కన్సార్టియం ఫర్ ఎలక్షన్స్ అండ్ పొలిటికల్ ప్రోసెస్ స్ట్రెంతనింగ్–సిఇపిపిఎస్( ఎన్నికలు, రాజకీయ క్రమాన్ని పటిష్ట పరిచేందుకు ఏర్పడిన సహవ్యవస్థ)కు కేటాయించారు. ఇది అమెరికాలో ఉన్న ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎలక్టొరల్ సిస్టమ్స్, ఇంటర్నేషనల్ రిపబ్లికన్ ఇనిస్టిట్యూట్, నేషనల్ డెమోక్రటిక్ ఇనిస్టిట్యూట్ అనే సంస్థలతో కూడిన కూటమి. ఎలన్ మస్క్ నిర్వహిస్తున్న ప్రభుత్వ సామర్ధ్య శాఖ(డోజె) వెల్లడించిన సమాచారమే ఇది. సాయం పేరుతో ఎంత ఖర్చు చేస్తే అంతగా ఆర్థికంగా, రాజకీయంగా అమెరికా లబ్ది పొందింది తప్ప ఊరికే ఒక్క డాలరు కూడా వెచ్చించలేదు.అమెరికా సాయ సంస్థ 1949లో అధ్యక్షుడు ట్రూమన్ హయాం నుంచి తరువాత కాలంలో అనేక మార్పులు, చేర్పులతో సహా అనేక దేశాలకు నిధులు కేటాయిస్తున్నది. వాటిని కమ్యూనిస్టు వ్యతిరేక, తనను వ్యతిరేకించే దేశాలకు వ్యతిరేకంగా ప్రచారం, కుట్రలు, పాలకులు, ప్రభుత్వాలను కూలదోయటం, అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులను ఆకట్టుకొనేందుకు, ఉగ్రవాదులతో సహా ఎన్‌జిఓలు, మరొక పేరుతో ప్రపంచ మంతటా తన తొత్తులను, విద్రోహులను సమకూర్చుకోవటం దానిపని. అందుకోసం ప్రపంచమంతటా పదివేల మంది సిబ్బంది, ఏటా వందబిలియన్ డాలర్ల వరకు బడ్జెట్‌తో నడుస్తున్నది. గూఢచార సంస్థ సిఐఏతో అనుసంధానించుకొని ప్రజాస్వామిక సంస్కరణలు, అభివృద్ధి పేరుతో కథ నడిపిస్తున్నది. మన దేశం, చైనాకు వ్యతిరేకంగా కుట్రలు చేసేందుకు 2004లో మిలీనియం ఛాలెంజ్ కార్పొరేషన్ (ఎంసిసి) ఏర్పాటు చేసి శ్రీలంక, నేపాల్ దేశాలను దానిలో చేరాలని వత్తిడి చేసింది. మొత్తం 29 దేశాలతో 2019 నాటికి 37 ఒప్పందాలు చేసుకుంది. 1990కి ముందు సోవియట్ యూనియన్‌తో ప్రచ్ఛన్న యుద్ధం సాగించిన కాలంలో దాని పనితీరు ఒక విధంగా ఉంటే తరువాత కొన్ని మార్పులు చేసుకుంది. అవి ఏవైనప్పటికీ ప్రపంచంలో మార్కెట్ సంస్కరణలతో సహా అమెరికా ప్రయోజనాలకు అనుగుణమైనవి, రాజకీయంగా వ్యతిరేకించేవారిని లక్ష్యంగా చేసుకున్నవే. తమ మిలిటరీ, రాజకీయ ఎత్తుగడలో భాగంగా ముందుకు తెచ్చిన క్వాడ్ కూటమిలో చేరాలని బంగ్లాదేశ్‌పై అమెరికా వత్తిడి తెచ్చింది. చిట్టగాంగ్ ప్రాంతంలోని సెయింట్ మార్టిన్ దీవిని తమకు కౌలుకు ఇవ్వాలని, అక్కడ మిలిటరీ కేంద్రం ఏర్పాటు చేస్తామని చేసిన ప్రతిపాదనను షేక్ హసీనా వ్యతిరేకించారు.

# మోడీ ద్వయం ఏమి చేయబోతున్నది ..?



ప్రధాని మోడీ, అమిత్‌షాలు నిశ్శబ్దంగా ఉన్నారంటే ఎవరికో మూడినట్లే. వారు ఏదైనా అలజడి సృష్టించే ముందు ప్రశాంతంగా ఉంటారు. ఎవ్వరికీ అంతుచక్కకుండా ఉంటారు. వారి వ్యూహాలను పసిగట్టడం వారితో ఉన్నా వారికి కూడా తెలియదు. కాంగ్రెస్ ముక్తభారత్ నినాదంతో రాజకీయాలు నెరిపిన మోడీ కొంతవరకు విజయం సాధించారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు పార్లమెంటులో ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు. అయితే ఇదొక్కటే చేయడం వల్ల ప్రజలు హర్షించరు..గుర్తించరని వారు గమనించలేక పోయారు. అందుకే గత ఎన్నికల్లో కాంగ్రెస్ వందసీట్లు గెల్చుకుని ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంటులో అడుగుపెట్టింది. ఆ పార్టీ కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. వయనాడ్‌తో పాటు రాయబరేలీలో కూడ రాహుల్ గెలిచి, వయనాడ్‌లో చెల్లెలు ప్రియాంకను మెల్లంగా లోక్‌సభ గడప తొక్కేలా చేశారు. అంతకుముందే తల్లి సోనియా రాజ్యసభలో చేరారు. మొత్తంగా కుటుంబం అంతా పార్లమెంటులో ఉన్నారు. ఇక మిగిలింది రాబర్ట్ వాద్రా మాత్రమే. ఆయన కూడా కర్నాటక లేదా తెలంగాన నుంచి రాజ్యసభ మెట్లు తొక్కినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. అయితే ఇదంతా కాంగ్రెస్ వైపు కనిపిస్తున్న కోణం. మోడీ కోణం మరోటిగా ఉంది. కేవలం 240 సీట్లకే పరిమితమైన బిజెపి, మొన్నటి ఎన్నికల్లో పూర్తిస్థాయి మెజార్టీ సాధించలేకపోయింది. ఈ క్రమంలో మళ్లీ కమలం ఆపరేషన్ మొదలవుతుందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. తమ కాంగ్రెస్ ముక్త భారత్ వ్యూహంలో భాగంగా మెల్లగా అడుగులు వేసే సూచనలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ మరో ఐదేళ్ల వరకు అధికారం కోసం వేచిచూడక తప్పదు. ఈలోగా పార్టీలో ఉన్న వృద్ధనేతలకు అంతకాలం వేచిచూసే ఓపిక ఉండదు. రాజకీయాల్లో ఇప్పుడు తమ వయసురీత్యా కూడా రాజకీయాలు నెరపుతున్నారు. తాజాగా శశిథరూర్ మోడీకి దగ్గరవుతున్నారన్న సంకేతాలు...తుఫాన్‌కు ముందు ప్రశాంతత లాంటివనే చెప్పాలి. అయితే తాను పార్టీ వీడడం లేదని శశిథరూర్ స్పష్టం చేసారు. ప్రతి రాజకీయవేత్త పార్టీ మారు క్రమంలో చేసే సాధారణ ప్రకటన ఇది. అయితే ఒక్క శశిథరూర్ కోసం మోడీ ద్వయం ప్రయత్నించదని గుర్తించాలి. ఆయనతోపాటు మరికొందరి కోసం గాలం వేసివుంటారు. కాంగ్రెస్‌ను చీల్చి చెండాడడానికి సమయం కోసం ఎదురు చూస్తున్నారు. రాహుల్ నాయకత్వం పట్ల విశ్వాసం లేని వారు వీరివలలో పడడం ఖాయం. కేరళలో సొంతంగా ప్రజలలోఇమేజ్‌ను ఆసరా చేసుకొని వరుసగా నాలుగుసార్లు లోక్‌సభకు ఎన్నికైన మాజీ కేంద్ర మంత్రి శశిథరూర్ ఇప్పుడు పార్టీలో తిరుగులేని నేతగా వెలుగొందుతున్న రాహుల్ గాంధీపై తిరుగుబాటు ధోరణి ప్రదర్శిస్తున్నారు. వరుసగా హర్యానా,మహారాష్ట్ర, ఢిల్లీలలో ఘోర పరాజయాలు మూటగట్టుకున్న తర్వాత 'ఇండియా' కూటమిలోని భాగస్వామ్య పార్టీలు అన్ని దూరం అవుతున్న సమయంలో శశిథరూర్ వ్యవహరిస్తున్న తీరు ఆ పార్టీ శ్రేణులను కలవరం పరుస్తున్న మాట నిజం. 2019లో పార్టీ పరాజయం తర్వాత, 2020లో ఐదుగురు మాజీ ముఖ్యమంత్రులు, పలువురు ఎంపిలు, మాజీ కేంద్ర మంత్రులతో కలిసి 23 మంది పార్టీ అధినేత్రికి రాసిన లేఖలో సైతం తిరుగుబాటు ధోరణి ప్రదర్శించారు. ఈ క్రమంలో గులాం నబీ ఆజాద్, కపిల్ సిబల్ లాంటి వారు తమదారి తాము చూసుకున్నారు. ఎందుకంటే కాంగ్రెస్ ఇకముందు సంపూర్ణ మెజార్టీతో తిరిగి అధికారంలోకి వస్తుందని నేతలకు నమ్మకం పోయింది. అందుకే శశిథరూర్ తిరుగుబాటును ఆ విధంగా కొట్టిపారివేయ లేము. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అక్టోబర్, 2022లో జరిగిన ఎన్నికల్లో గాంధీ కుటుంబం బలపరిచిన మల్లికార్జున్ ఖర్గేపై పోటీ చేసి మొత్తం 5000 మంది ఓటర్లలో 1500కు పైగా ఓట్లు సంపాదించడం పార్టీలో విస్తృత ప్రతిపాదికలో థరూర్‌కు గల మద్దతును తెలుపుతున్నది. నిజంగా ఆ నాడు థరూర్‌ను పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకొని ఉంటే నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ బలమైన ప్రాతిపదికను ఏర్పరచుకొని ఉండేదని పలువురు భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ ను కలిసేందుకు ప్రధాని మోడీ ప్రత్యేకంగా అమెరికాకు వెళ్లిన సందర్భంలో రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు తీవ్రమైన విమర్శలు గుప్పిస్తే, శశిథరూర్ మాత్రం ఫలవంతమైన పర్యటన అని పొగడ్తలతో ముంచెత్తారు. అక్రమ వలసదారులు అమానుష రీతిలో పంపడాన్ని మోడీ ప్రస్తావిస్తే బాగుండెడిది అని చురకలు అంటిస్తూనే టారిఫ్‌ల విషయంలో వెంటనే ట్రంప్ కఠిన నిర్ణయం తీసుకోకుండా చర్చల పేరుతో వాయిదా వేయగలిగారని కొనియాడారు. తమ రాజకీయ ప్రత్యర్థులను థరూర్ పొగడ్తలతో ముంచెత్తడం సహజంగానే కాంగ్రెస్ నేతలకు ఆగ్రహం కలిగించింది. విదేశీ పర్యటనలో ఉన్న థరూర్ తో వెంటనే మాట్లాడాలని స్వయంగా రాహుల్ గాంధీ రంగంలోకి దిగారు. ఫిబ్రవరి 18న రాహుల్‌ను కలిసిన థరూర్ తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో తన పాత్ర ఏమిటో ముందు స్పష్టం చేయమని రాహుల్ గాంధీని నిలదీశారు. పార్లమెంట్ చర్చలలో పార్టీ ప్రతినిధిగా తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, పార్టీలో సైతం తనకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని, ఏ కమిటీలో తనకు అవకాశం ఇవ్వడం లేదని నిలదీశారు. ఈ విషయాలపై ఎటువంటి సమాధానం ఇవ్వలేక రాహుల్ గాంధీ మౌనం వహించినట్లు తెలుస్తున్నది. అంతేకాదు, తాను ఇప్పటికీ పార్టీకి అందుబాటులోనే ఉన్నానని చెబుతూనే తన అవసరం లేదని పార్టీ భావిస్తే తనకూ వేరే మార్గాలు ఉన్నాయని ఆ తర్వాత స్పష్టంగా హెచ్చరించారు. అంటే థరూర్ ధిక్కార ధోరణి మొదలయ్యిందనే చెప్పాలి. ఇక్కడ ఒక్క థరూర్ మాత్రమే మనకు పైకి కనిపిస్తున్నారు. కానీ కాగ్రెస్ పుట్టి ముంచడానికి అనేకులు సిద్ధంగా ఉండివుంటారు. కాంగ్రెస్‌కు బీటలు వేయడంలో థరూర్ అడుగు వేస్తే మరికొందరు ముందుకు రావచ్చు. మహారాష్ట్ర తరహాలో కాంగ్రెస్ చీలిక అనివార్యం కావచ్చు. మోడీ ద్వయం ప్రశాంతతకు ఇది కారణం కూడా కావచ్చు. రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. జమిలి ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి వంటి సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో తమ పీఠాన్ని బలోపేతం చేసుకునే పనిలో మోడీ ద్వయం ఏమైనా చేసే అవకాశం ఉంది.

# ఈ వలసల ఆరాటం ఏనాటిదో..!



పంతొమ్మిదవ శతాబ్దపు చివరి దశాబ్దాలకే అమెరికా 'ది న్యూ వరల్డ్' (కొత్త ప్రపంచం)గా ఆవిర్భవించింది. విశాలమైన భూభాగంబీ దినదిన ప్రవర్ధమానమౌతున్న పారిశ్రామిక రంగంబీ విస్తరించిన వ్యవసాయ, ఉత్పాదన రంగాలుబీ ఇబ్బడి ముబ్బడిగా వచ్చిపడుతున్న లాభాలు, పటిష్ఠమైన ప్రజాస్వామ్య, ఉన్నత విద్యా వ్యవస్థలు, అపారమైన వ్యక్తి స్వేచ్ఛ, వేళ్లూనుకుంటున్న ఆధునిక జీవనశైలి లాంటి అంశాల దృష్ట్యా అమెరికాను పాశ్చాత్య నాగరికతకు ప్రతీకగా, అవకాశాల పెన్నిధిగా యావత్ ప్రపంచం గుర్తించింది. ప్రపంచం నలుమూలల నుండి ప్రజలు అమెరికాకు వలసపోవడానికి ఉద్యుక్తులయ్యారు. వీరిలో శ్రామికులు, విద్యావంతులు, వ్యాపారులు, వ్యవసాయదారులు ఉండేవారు. అత్యధికులు ఉపాధి అవకాశాల కోసమే అక్కడకు వెళ్ళేవారు.790లో ఒక క్రైస్తవ మతబోధకుడితో మొదలైన భారతీయుల అమెరికా వలస పంతొమ్మిదవ శతాబ్దపు నడుమకల్లా పశ్చిమ తీరాన చిన్న చిన్న వ్యాపార స్థావరాల ఏర్పాటుతో ఊపందుకున్నది. వందల సంఖ్యలో పంజాబీలు, ముఖ్యంగా సిక్కులు వివిధ మార్గాలగుండా అమెరికా చేరుకునేవారు. 1910 కల్లా అధికారికంగా భారతీయుల సంఖ్య 3000కు చేరుకోగా అనధికారంగా అమెరికా పౌరులుగా చలామణి అయ్యేవారి సంఖ్య ఎన్నోరెట్లు అధికంగా ఉండేదిఆసియా ఖండం నుండి ప్రజల వలసలను నిరోధించడానికి 'ఆసియన్ ఎక్స్‌క్లూజన్ లీగ్' అనే సంస్థ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 'ఓరియంటల్ ఎక్స్‌క్లూజన్ ఏక్ట్ అఫ్ 1923' అనే చట్టాన్ని ప్రవేశపెట్టించింది. పెరుగుతున్న జపాన్ ప్రాబల్యం, పారిశ్రామిక ప్రగతిని 1897లో జాక్వెస్ నోవికోవ్ అనే రష్యన్ మేధావి 'ఎల్లో పెరిల్' (పసుపు ప్రమాదం)గా అభివర్ణించగా, రష్యాపై జపాన్ గెలుపు, అదే విధంగా జపాన్, చైనాల నుండి పెరుగుతున్న వలస నేపథ్యంలో 'ఎల్లో పెరిల్'కు మరింత ప్రాచుర్యం లభించింది. పాశ్చాత్య దేశాల అస్తిత్వానికి ఏషియన్లు ప్రమాదకారులన్న ఒక జాత్యహంకార భావన ఇది. వీరి నుండి తమ అవకాశాలకు ముప్పు వాటిల్లనుందని అభద్రతా భావంతో శ్వేతజాతి దురహంకార సంస్థలు జపనీయుల నివాస సముదాయాలపై భౌతిక దాడులు కూడా చేసేవారు. భారతీయులకు పౌరసత్వాన్ని నిరాకరించడానికి ప్రధాన ప్రాతిపదిక వారు తెల్లజాతివారు (కకెసియన్ తెగ) కాకపోవడమే. ఈ కారణంగా యూరోపియన్లకు సునాయాసంగా లభించే పౌరసత్వం భారతీయులకు గగనమయ్యేది. అమెరికాలో న్యాయ పోరాటం చేసి ఆ దేశ పౌరసత్వాన్ని చేజిక్కించుకున్న మొట్టమొదటి భారతీయుడు భికాజీ బల్సారా. జొరాష్ట్రియన్ (పార్శి) అయిన బల్సారా 1900లో నూలు వర్తకునిగా అమెరికాలో అడుగుపెట్టాడు. న్యూయార్క్‌లో స్థిరపడి 1906లో పౌరసత్వానికై దరఖాస్తు చేసుకోగా అది తిరస్కారానికి గురైంది. అప్పటికి అమలులో ఉన్న దేశీయకరణ చట్టం, 1790, ప్రకారం కేవలం స్వతంత్ర శ్వేత జాతీయులే పౌరసత్వానికి అర్హులు. ఆ నిరాకరణను వలస దేశం నుండి వచ్చిన శ్వేతేతరుడైన బల్సారా న్యూయార్క్ సర్క్యూట్ కోర్టులో సవాలు చేస్తూ తాను పార్సీని గనుక శ్వేత (ఇండో యూరోపియన్ ఆర్య) జాతికే చెందుతానని వాదించాడు. ఈ ప్రాతిపదికపై అతనికి పౌరసత్వాన్ని ఇస్తే పెక్కుమంది ఆఫ్ఘన్లు, హిందువులు, అరబ్బులు కూడా పౌరసత్వానికి అర్హులవుతారని పేర్కొంటూ అతని వ్యాజ్యాన్ని కోర్టు కొట్టివేసింది. అయితే, బల్సారా ఉన్నత వ్యక్తిత్వం కలవాడని, ఆయన సర్క్యూట్ కోర్టుకు అప్పీల్ చేసుకోవచ్చునని సెలవిచ్చింది. సర్క్యూట్ కోర్టు 'శ్వేతజాతి' అంటే, నలుపు, పసుపు, గోధుమ వర్ణ సమూహాలకు చెందనిది కనుక పార్సీలను శ్వేతజాతిగా పరిగణిస్తూ బల్సారాకు 1909లో పౌరసత్వాన్ని ప్రసాదించింది. ఇక, అమృత్‌సర్ జిల్లాలో పుట్టి పట్టభద్రుడైన భగత్‌సింగ్ థీండ్ ఫిలిఫైన్స్‌లో కొంత కాలం పనిచేసి మనీలా నుండి కష్టాలు పడి సముద్ర మార్గాన మిన్నెసోటా చేరుకున్నాడు. ప్రయాణం మధ్యలో ఆయన సోదరుడు మరణించాడు. గద్దర్ పార్టీ కార్యకలాపాలలో పాల్గొన్నందుకు బ్రిటిష్ ప్రభుత్వం ఈయనతో పాటు మరొక ఏడువేల మంది పంజాబీలపై నిఘా పెట్టింది. 1918లో ప్రథమ ప్రపంచ సంగ్రామంలో అమెరికన్ సైనికుడిగా వాషింగ్టన్‌లో సేవలందించినందుకు గాను థీండ్‌కు పౌరసత్వ ధ్రువీకరణ పత్రాన్ని 'క్యాంపు లూయిస్' జిల్లా కోర్టు ద్వారా ప్రభుత్వం అందించింది. కానీ థీండ్ హిందువు గనుక శ్వేత జాతి కింద పరిగణించలేమని అతని ధ్రువీకరణపత్రాన్ని 'బ్యూరో ఆఫ్ నేచురలైజేషన్' తృణీకరించింది. అప్పట్లో భారత ఉపఖండం నుండి వలస వెళ్లిన ముస్లిమేతరులందరూ హిందువులుగానే పరిగణింపబడేవారు. వెంటనే థీండ్ స్టేట్ ఆఫ్ ఒరెగాన్‌కు దరఖాస్తు చేయగా ఆయన విద్యార్హతలు, శ్వేతజాతి వారితో ఉన్న సత్సంబంధాలు, ఆయన ఉన్నత కులం (జాట్), ఆయన సత్ప్రవర్తన లాంటి అంశాలను చూపి, బ్యూరో ఆఫ్ నేచురలైజేషన్ అభ్యంతరాలనూ ఆయన బ్రిటిష్ వ్యతిరేక విద్రోహ చర్యలనూ సైతం తోసిపుచ్చి పౌరసత్వానికి అర్హుడిగా ప్రకటించింది. దీనిని కూడా బ్యూరో సుప్రీమ్ కోర్టులో సవాలు చేసి రద్దు చేయించింది. ఇదే సమయంలో దబ్బై మంది భారతీయుల పౌరసత్వం రద్దయింది. అదే తరుణంలో మొదటి ప్రపంచ యుద్ధ వీరులందరికీ పౌరసత్వాన్ని ప్రసాదించవచ్చునన్న చట్టం అమలులోకి వచ్చి థీండ్‌కు పౌరసత్వం లభించింది.

# ముఖ్యమంత్రి రేవంత్ నోట.. షాకింగ్ మాట..

**న్యూ ఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**

-హస్తిన పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

-బుధవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు.ఐదు అంశాలపై ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

-తెలంగాణకు అండగా నిలవాలని ప్రధానిని సీఎం కోరారు.

-ప్రధానితో భేటీ అనంతరం మీడియాతో చిట్ చాట్‌లో పాల్గొన్నారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.

-నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి,అక్రమాలు, ఇటీవలి కాలంలో వరుసగా చోటు చేసుకుంటున్న మరణాలు అంశాలపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు.

-కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ అనుమానాస్పదంగా మృతి చెందితే.. కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.

-విచారణ కోరతారా లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ముడు అనుమానాస్పద మరణాలు చోటు చేసుకున్నాయన్నారు. కేదార్, కాళేశ్వరం కేసులు వాదిస్తున్న న్యాయవాది సంజీవ్ రెడ్డి, కేసు వేసిన లింగమూర్తి -మరణాలపై కేసీఆర్ ఎందుకు విచారణ కోరడం లేదని సీఎం ప్రశ్నించారు.

-త్వరలోనే డ్రగ్స్ కేసు విచారణకు రాబోతోందన్నారు. ప్రభుత్వానికి ఫిర్యాదు వస్తే తాము విచారణ చేపడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

-కేదార్ మృతదేహం ఇండియాకు రానుందన్నారు.

-ఒక మాజీ ఎమ్మెల్యే దుబాయ్‌లోనే ఉన్నారని.. అతను ఎవరు అని ప్రశ్నించారు సీఎం.

-ఇదే సమయంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు.

-ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్‌లో 11 సంస్థలు పని చేస్తున్నాయని సీఎం చెప్పారు.

-ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. ఎస్ఎల్‌బీసీని వందశాతతం పూర్తి చేసి తీరుతామన్నారు.

-కమీషన్ల రావనే ఉద్దేశంతోనే ఎస్ఎల్‌బీసీ పనులను కేసీఆర్ పక్కన పెట్టేశారని సీఎం ఆరోపించారు.

-ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తామని ఉద్ఘాటించారు.

-ప్రాజెక్టు పెరిగిన అంచనాలతో కలిపి రూ. 5,000 కోట్ల లోపే ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు.

-ఇది పూర్తయితే.. మూడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయని సీఎం వివరించారు.

-బీఆర్ఎస్ హయాంలో అంతా అవినీతే..

-బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంతా అవినీతే జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

-కాళేశ్వరం నిపుణుల కమిటీ నివేదికల ఆధారంగానే చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

-ఇక ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై స్పందించిన సీఎం..

-ఉప ఎన్నికలు ఎలా వస్తాయో అర్థం కావడం లేదన్నారు.

-2014 నుంచి 2024 వరకు ఉన్న శాసన వ్యవస్థే ఇప్పుడూ ఉందని గుర్తు చేశారు.

-బీఆర్ఎస్ రాష్ట్రంలో ఎక్కడుందని ప్రశ్నించారు.

-పోటీలో లేని వారు మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ సెటైర్లు వేశారు.

-అధ్యక్షుడు ఎవరైనా బీజేపీతోనే తమకు పోటీ అని రేవంత్ పేర్కొన్నారు.

-బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ పని చేస్తోందని ఆరోపించారు.

-ఫోన్ టాపింగ్ అంశంలో విదేశాలలో ఉన్న వారిని తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్న సీఎం..

-ఈ విషయంలో కేంద్ర మంత్రులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. విదేశాల్లో ఉన్న వాళ్లను ఎవరు తీసుకొస్తారో తెలియకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు.

-మెట్రోను కేంద్ర క్యాబినెట్ ముందుకు తీసుకురాకుండా అడ్డుకున్నదే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డే అని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

-తాను ప్రధానికి ఇచ్చిన ఐదు విజ్ఞప్తులను సాధించుకొని తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి, బండి సంజయ్ మీద ఉందన్నారు సీఎం.

-తన వంతుగా చేయాల్సింది తాను చేశానని..

-అవన్నీ తీసుకొచ్చి క్రెడిట్ వాళ్ల సొంతం చేసుకోవచ్చునని పేర్కొన్నారు.

-ఇది చేస్తే.. బహిరంగ సభ ఏర్పాటు చేసి వారికి సన్మానం కూడా చేస్తానని సీఎం ప్రకటించారు.

-కేంద్రానికి రాష్ట్రం నుంచి పన్నులు ఎంత కడుతున్నామో అంతే స్థాయిలో రాష్ట్రాలకు వాటా రావాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు.

-హైదరాబాద్‌కు మెట్రో తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ, నాటి కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి అని గుర్తు చేశారు సీఎం.

-ఫోన్ ట్యాపింగ్ కేసు హైకోర్టు మానిటరింగ్ చేస్తోందన్నారు.

-సీబీఐ కేసులు అడ్డం పెట్టుకొని బీఆర్ఎస్‌ను విలీనం చేసుకోవాలని బీజేపీ ఆలోచిస్తోందని ఆరోపించారు సీఎం.

-ఫార్ములా ఈ, గొర్రెల పంపిణీ కేసులో కేసులో ఈడీ ఇన్వాల్వ్ అయిందని.. ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారాయన.

-రాత్రికి రాత్రి తాము ఎవరినీ అరెస్ట్ చేయమని.. అది తమ విధానం కూడా కాదన్నారు.

-కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై కమిషన్ విచారణ జరుగుతోందన్నారు సీఎం.

-రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుపై దృష్టి సారించామన్న సీఎం రేవంత్.. తాము చేస్తున్న పనులకు ప్రచారం కల్పించుకోవడం లేదన్నారు.

-ఇక తన కేబినెట్‌లోని మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. వారందరూ అనుభవజ్ఞులేనని పేర్కొన్నారు.

-వారి వారి శాఖలో సమర్థవంతంగా పని చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో తన పాలన అద్భుతంగా ఉందన్నారు. ఎవరి ఫోన్లలో వారు ధైర్యంగా మాట్లాడుకునే స్వేచ్ఛ తాను కల్పిస్తున్నట్లు సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు..

# ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు జమ జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రారంభం ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో నిధులు జమ చేసిన ప్రభుత్వం మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ ఆ తర్వాత మండలి ఎన్నికల నేపథ్యంలో అమల్లోకి ఎన్నికల కోడ్ దీంతో నిలిచిపోయిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అయితే ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసిన మంత్రి సీతక్క దీంతో ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

చెల్లించిన ప్రభుత్వం 66,240 మంది కూలీల ఖాతాల్లో 39.74 కోట్లు జమ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు 50.65 కోట్లు చెల్లించిన ప్రభుత్వం ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించనున్న ప్రభుత్వం రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దదిక్కుగా నిలుస్తున్న తెలంగాణ ప్రభుత్వం దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉపాధి కూలీలకు ఆర్థిక చేయుత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రభుత్వం ఒక సీజన్ కు 6000 రూపాయలు చొప్పున కూలీలకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం డిబిటి పద్ధతిలో ఉపాధి కూలీల ఖాతాల్లోకి నేరుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను జమ చేస్తున్న ప్రభుత్వం

# ప్రధాని మోదీతో సీఎం రేవంత్ భేటీ.. కోరింది ఇవేనట..

**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. దాదాపు గంటకు పైగా మోడీతో భేటీ అయిన రేవంత్ రెడ్డి రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఐదు అంశాలపై ప్రధానితో సీఎం రేవంత్ చర్చించారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి ఐదు అంశాలపై ప్రధానికి నివేదిక ఇచ్చారు సీఎం. ఆర్ఆర్ఆర్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో రైల్ వేస్ టు కు రూ.24269 కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 55 కిలోమీటర్ల మేర పొడవు ఉన్న మూసీ నదికి పునర్జీవం కల్పించడం మూసీ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమని.. మూసీ ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఇవ్వాలని వినతి చేశారు.అలాగే తెలంగాణకు 29 మంది ఐపీఎస్‌ల కొరత ఉందని ప్రధానికి తెలిపారు. సెమీ కండక్టర్ మిషన్, అడ్వాన్స్ సెమీ కండక్టర్ అండ్ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చర్ హబ్బుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుందని మోదీకి వెల్లడించారు. తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్ట్‌ల వివరాల నివేదికను ప్రధాని మోదీకి సమర్పించారు. ప్రధాని కూడా గత పదేళ్ల ప్రభుత్వంలో తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్‌ల వివరాలను రేవంత్‌కు ఇచ్చారు.తెలంగాణలో చేపట్టిన పలు ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేయడంతో పాటు విభజన చట్టంలోని పెండింగ్ సమస్యలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై ప్రధానికి వివరించారు. పలువురు కేంద్రమంత్రులను కూడా రేవంత్ కలిసే అవకాశం ఉంది.సీఎం రేవంత్ వెంట మంత్రి శ్రీధర్ బాబు, పలువురు ముఖ్యనేతలు ఉన్నారు..

## శివరాత్రి సందర్భంగా పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని జనగామ శ్రీ త్రిలింశ్వర రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

**ప్రజా స్వేచ్ఛ , గోదావరిఖని న్యూస్**




జనగామ గ్రామం లోని త్రిలింగ రాజరాజేశ్వర స్వామివారి కి అభిషేకం నిర్వహించిన అనంతరం ఎంపీ వంశీకృష్ణ శాలువాలతో సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వంశీ కృష్ణ పరమశివుడి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి ప్రజల కష్టాలు తొలగి రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలి నియోజకవర్గ అభివృద్ధికి నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తా...ఎంపీ వంశీ కృష్ణ ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ పి గోవర్ధన్ కోటి కళ్యాణ్ నగర్ విజయ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## పలు శివాలయాలలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



**ఎస్ఆర్ నగర్,ప్రజా స్వేచ్ఛ**

అమీర్పేట్ డివిజన్ లోని గురుమూర్తి నగర్ లో శ్రీ వినాయక దేవాలయం ఆవరణలో గల శివాలయంలో కూర్మ బస్తీలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో ఉన్న శివాలయంలో మాజీమంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు శివలింగానికి అభిషేకం పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు భక్తులందరికీ ఎమ్మెల్యే తలసాని శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు ఆ కైలాసనాదుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఈవోలు నరేందర్ రెడ్డి జయంతి మాజీ కార్పొరేటర్ నామాన శేషు కుమారి అమీర్పేట్ జనరల్ సెక్రెటరీ నామాన సంతోష్ మణికుమార్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అశోక్ యాదవ్ ప్రవీణ్ రెడ్డి రామ్ నివాస్ బన్సల్ గోపిలాల్ చౌహాన్ కూతురు నరసింహ కట్ట బలరాం అమీర్పేట్ హాస్టల్స్ ప్రెసిడెంట్ రాజారామ్ చౌదరి శివ వినోద్ వనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్



**వరంగల్ జిల్లా:ప్రజా స్వేచ్ఛ**

రిపోర్టర్ ఫిబ్రవరి 26 మహాశివరాత్రి సందర్బంగా వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్ చెన్నరావుపేట శివాలయంలో కుటుంబ సమేతంగా "రాజా రాజేశ్వరా స్వామి"కి ఘనంగా పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు భక్తులందరికీ శ్రావణ్ కుమార్ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు ఆ శివుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## శివాలయంలో, ప్రత్యేక పూజలు నిర్వహించిన,వంగవేటి రామారావు.



**మునగాల ,ప్రజా స్వేచ్ఛ**

మునగాల శివాలయంలో, ప్రత్యేక పూజలు నిర్వహించిన, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన. జిల్లా గ్రంధాలయం చైర్మన్ వంగవేటి రామారావు.... ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, కోదాడ మార్కెట్ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, మండల నాయకులు, నల్లపాటి శ్రీనివాస్, జానకి రెడ్డి, దేవాలయ చైర్మన్ వాస శ్రీనివాసరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి గ్రామ భక్తులు పాల్గొన్నారు.

# పొన్నం అశోక్ గౌడ్ మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా కోర్టులో న్యాయవాదులతో ప్రసంగం

**మల్కాజ్‌గిరి– ప్రజా స్వేచ్ఛ**
ఈ కార్యక్రమం మేడ్చల్-మల్కాజ్‌గిరి లీగల్ సెల్ సమావేశం లో భాగంగా నిర్వహించబడింది, ఇందులో న్యాయవాదుల సమస్యలు, న్యాయవాదుల రక్షణ చట్టం, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్, భీమా (ఇన్సూరెన్స్), మరియు ఇతర సమస్యలు చర్చించబడ్డాయి. ఈ సందర్భంగా మోమిన్ రోషన్ జమీర్, ఈ. దేవ, తిరుపతి వర్మ, పొన్నం దేవ రాజ్ గౌడ్, పి. అభిలాష్ ప్రభాకరణ్, డేవిడ్ రాబర్ట్ సన్, కె. నరేందర్, కిషన్ రాజ్ చౌహాన్, సురేందర్ గౌడ్, రాజ్‌కుమార్, రేవంత్ నాయుడు, సాయి కిరణ్, ఉమేష్, ప్రభాకర్, ఐజాజ్, ఫయాజ్, సుమలత, వర లక్ష్మి, ప్రమీలా, మాసి, పద్మావతి, షీబా రాణి, స్వర్ణలత, ప్రతాప్ వర్ధ, పవన్, హరి కుమార్, నవీన్ గౌడ్, శ్రవణ్ కుమార్, శివ కుమార్, సునితా రాజ్ మామ్, సందీప్, నర్సింహ, సోహైల్, జాకీర్, మరియు అనేక మంది న్యాయవాదులు మరియు



లీగల్ సెల్ సభ్యులు హాజరయ్యారు.

## హైదరాబాద్ వక్ఫ్ ప్రొటెక్షన్ అండ్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా నియమితులైన మోమిన్ రోషన్ జమీర్



**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**
మోమిన్ రోషన్ జమీర్, అడ్వకేట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఇన్‌చార్జ్ సోషల్ మీడియా, లీగల్ సెల్ (చట్టం, మానవ హక్కులు మరియు ఆర్టీఐ విభాగం), తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ గారిని హైదరాబాద్ వక్ఫ్ ప్రొటెక్షన్ అండ్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా నియమితులైన సందర్భంగా మెడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా లీగల్ సెల్ – TPCC సభ్యులు 25 ఫిబ్రవరి 2025 న మెడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కోర్ట్ కాంప్లెక్స్ లో ఘనంగా సన్మానించారు.

# యు ఏ ఈ ఉద్యోగ కుంభకోణంలో చిక్కుకున్న తెలంగాణ కార్మికుడు

## రక్షించబడి సురక్షితంగా ఇంటికి

**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి 26**
చిట్కియల గ్రామం, కొడిమియల్ మండలం, తెలంగాణకు చెందిన వలస కార్మికుడు కడకుంట్ల శ్రీకాంత్, మోసపూరిత విదేశీ నియామక సంస్థ చేతిలో మోసపోయి సురక్షితంగా భారతదేశానికి తిరిగి వచ్చాడు శ్రీకాంత్‌కు సి ఎం ఆర్ ఇంటర్నేషనల్ మ్యాన్‌పవర్ కన్సల్టెన్సీ (ఆర్ ఏ ఐడి : 5569946) ద్వారా యూ ఏ ఈ లో ఎలక్ట్రీషియన్ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు,కానీ తిరిగి వచ్చిన వెంటనే లేబర్ ఉద్యోగంలో చేర్చారు.అతని పాస్‌పోర్ట్‌ను



స్వాధీనం చేసుకున్నారు మరియు 7,300 ఏఈడి (?2 లక్షలు) జరిమానా విధించాలని బెదిరించారు.భారత ప్రభుత్వం,టి పి సి సి ఎన్ ఆర్ ఐ సెల్ మరియు మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్టర్నల్ అఫైర్స్ జోక్యం చేసుకుని,అతని విడుదలకు జరిమానా మొత్తాన్ని భరించాయి.టి పి సి సి ఎన్ ఆర్ ఐ సెల్ కన్వీనర్ డాక్టర్ షేక్ చంద్ పాషా,శ్రీకాంత్ తిరిగి వచ్చిన తర్వాత అతని ఇంటికి వెళ్ళి,శ్రీకాంత్ యొక్క కష్టాలను అర్థం చేసుకోవడానికి సందర్శించారు.శ్రీకాంత్ టి పీ సీ సీ ఎన్ ఆర్ ఐ సెల్ మరియు ప్రభుత్వ సంస్థలకు,అతన్ని సురక్షితంగా తిరిగి తీసుకువచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.విదేశీ ఉద్యోగ స్కామ్‌ల బాధితులకు న్యాయం జరిగేలా మోసపూరిత ఏజెన్సీపై చట్టపరమైన చర్యలు ప్రారంభించబడ్డాయని టి పీ సీ సీ ఎన్ ఆర్ ఐ డా.షేక్ చంద్ పాషా తెలిపారు

# భక్తులతో కిటకిటలాడిన స్పటిక లింగేశ్వర ఆలయం





## పోచారం ఆలయంలో అంగరంగ వైభవంగా శివరాత్రి వేడుకలు

**ప్రజా స్వేచ్ఛ ఫిబ్రవరి 26 పోచారం మున్సిపాలిటీ**
మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారం గ్రామం స్పటిక లింగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవంగా కన్నుల పండుగ శివరాత్రి వేడుకలను నిర్వహించారు. స్పటిక లింగేశ్వరాలయంలో భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఎక్కడ చూసినా ఎటువైపు తిరిగిన శివనామ స్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగిపోయింది వేద పండితుల ఆధ్వర్యంలో స్వామివారి అష్టోత్తరాలు అభిషేకాలు కన్నుల పండుగ నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు ఆలయానికి మహాదేవుని దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఆలయ ప్రాంగణంలో చిన్న పిల్లల చేత కూచిపూడి భరతనాట్యం లాంటి ప్రోగ్రాములు ఏర్పాటు చేశారు శివరాత్రి రోజు జాగారం ఉండే భక్తులను అలరించే విధంగా ఆర్కెస్ట్రా ప్రోగ్రాం ఏర్పాటు చేశారు మహాశివరాత్రి సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ పోచారం మున్సిపాలిటీ ఇలలోని శివాలయాలలో భక్తులు భక్తి పారవశ్యంతో మునిగిపోయారు ఆలయాల వద్ద ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు

# ఉల్లి తిమ్మాయపల్లిలో మహాశివరాత్రితో 25 సంవత్సరాలు పురస్కరించుకున్న శివాలయం.!

**ప్రజా స్వేచ్ఛ ఫిబ్రవరి 26 మెదక్ జిల్లా**
మెదక్ జిల్లా చేగుంట మండలంలోని ఉల్లి తిమ్మాయపల్లి గ్రామ శివాలయంలో కంతారెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, మహాశివరాత్రి సందర్భంగా బుధవారం సిల్వర్ జూబ్లీ 25 సంవత్సరాలు పురస్కరించుకొని భక్తులకు కోరిన కోరికలు తీరుస్తున్న శివాలయం. చుట్టుపక్కల గ్రామాలలో ఎక్కడా లేని అతి పురాతనమైన గుడి అని అర్చకులు రాఘవేంద్ర శర్మ అన్నారు.పూజలు ఆచరించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. గురువారం బండ్లు తిరుగుట, శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఉంటుందని అర్చకులు తెలిపారు.భక్తులు,తమ మొక్కులను చెల్లించి



భక్తిశ్రద్ధలతో శివునికి పూజలు జరుపుకొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. భక్త జనం భజన బృందంతో ఆలయం నుండి ఉల్లి తిమ్మాయపల్లి కమాన్ వద్ద ఉన్నటువంటి నందీశ్వర వద్దకు వెళ్లి పూజలు ఆచరించి రెండు గ్రామాల ప్రజలు సుఖ సంతోషాలతో ,ఆయురారోగ్యాలతో ,వర్ధిల్లాలని భక్తులు కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో ,అర్చకులు



రాఘవేంద్ర శర్మ, కంటారెడ్డి నరసింహారెడ్డి,కాంచెట్టి ఎల్లము ,కుమ్మరి సత్యనారాయణ, అనంతసాగర్ మాజీ సర్పంచ్ లక్ష్మీ సిద్ధరాములు యాదవ్,మహేష్ ,నాగభూషణం, లింగం,సిద్ధిరాములు,వెంకట్ గౌడ్, అంజా గౌడ్, కిష్టా గౌడ్, మధు,శేఖర్ ,మల్లేశం,సత్యనారాయణ,మహేష్ గౌడ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# వైభవంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు





**ప్రజా స్వేచ్ఛ ఫిబ్రవరి 26 వలిగొండ ప్రతినిధి**
మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో పుణ్యక్షేత్రమైన.శ్రీ శ్రీ పర్వతావర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మహాశివరాత్రి సందర్భంగా కళ్యాణ మహోత్సవం, హోమములు, అభిషేకములు, అర్చన కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పగడాల అశోక్ కుమార్ మాట్లాడుతూ.ఈ దేవాలయం ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమని పురాతనలలో కూడా ఈ దేవాలయం గురించి మనం చదువుకున్నామని భక్తి శ్రద్ధతో పూజలు చేస్తే అనుకున్న పనులు నెరవేరుతాయని ఆనాటి నుండి ఈనాటి వరకు ఆ నమ్మకం భక్తులలో కలిగి ఉన్న దేవాలయంఅని అన్నారు సందర్భంగా.పూజా కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సోలిపురం శ్రీకాంత్ రెడ్డి గొల్లపెల్లి ఇంద్రసేనారెడ్డి ఆలయ కార్యవర్గ సభ్యులు.
పెద్దబోయిన శంకరయ్య బత్తుల నరసింహ గరిసె చిన్న కిష్టయ్య పెద్ద బోయిన అభిరాం దుబ్బ రామకృష్ణ వెంకటగల్ల గణేష్ ఆలయ కమిటీ సభ్యులు.గరిసే నరసింహ పెద్ద బోయిన యాదగిరి పల్సం బాలయ్య దుబ్బ దాసు ఏలే మణిక్యం వడ్డేబోయిన సత్యనారాయణ గజ్జి లింగయ్య బెలిదే సాయి ప్రసాద్ కుమ్మరి బాలయ్య వేముల సుధాకర్,ఎన్నారం లింగం చెన్నారం శివ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రామలింగేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే



**ప్రజా స్వేచ్ఛ ఫిబ్రవరి 26 అడ్డాకల్ ప్రతినిధి**
శివరాత్రి పర్వదినం సందర్భంగా,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,బుధవారం అడ్డాకల్ మండలం కందూరు గ్రామంలో గల స్వయంభు రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఎంతో ప్రాశస్తం ఉందని,కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉన్న స్వయంభు రామలింగేశ్వరుని దర్శించుకుంటే ఏకంగా కాశీ విశ్వేశ్వరున్ని దర్శించుకున్నంత పుణ్యం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కందూరుకు మరో చరిత్ర ఉందని ఇక్కడ ఉన్న కల్ప వృక్షాలు మరెక్కడా లేవని ఆయన అన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన తడక జగదీశ్వర్ గుప్తా

**ప్రజా స్వేచ్ఛ ఫిబ్రవరి 26 గ్రేటర్ హైదరాబాద్ ప్రతినిధి**
మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా కీసరగుట్ట దివ్య క్షేత్రం శ్రీరామలింగేశ్వర స్వామి దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదములు స్వీకరించిన వైఎస్ఆర్సిపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మరియు ప్రపంచ ఆర్య వైశ్య మహా సభ ఉపాధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా తదితరులు

# బిజినెస్

## ఎంజీ నుంచి కామెట్ బ్లాక్‌స్టార్మ్ ఎడిషన్ ఆవిష్కరణ



జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా తన కామెట్ విద్యుత్ కారును బ్లాక్‌స్టార్మ్ ఎడిషన్‌లో ఆవిష్కరించింది. ఈ నలుపు రంగు బుజ్జి కారు ఎక్స్ షోరూం ధరను రూ.7.8 లక్షలుగా నిర్ణయించింది. అయితే బ్యాటరీకి అదనంగా చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించింది. కాగా బ్యాటరీ ధర ఎంతనేది స్పష్టం చేయలేదు. కామెట్ ఎగ్జిక్యూటివ్ వేరియంట్ ధర రూ.4.99 లక్షలతో (బ్యాటరీ రెంట్ అదనం) పోలిస్తే దీని ధర దాదాపు 2.8 లక్షలు ఎక్కువ. కొత్త ఎంజి కామెట్ బ్లాక్‌స్టార్మ్ ఎడిషన్‌ను రూ.11,000తో బుకింగ్ చేసుకోవచ్చని ఆ కంపెనీ తెలిపింది. 55 రకాల కనెక్టెడ్ ఫీచర్లు కలిగిన ఈ కారు సింగిల్ చార్జీతో 230 కిలోమీటర్లు ప్రయాణించవచ్చని పేర్కొంది.

## కుప్పకూలుతున్న స్టాక్ మార్కెట్లు

దేశీయ ఈక్విటీ మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులను తరలించుకుపోతుండటం, కార్పొరేట్ల నిరుత్సాహక ఆర్థిక ఫలితాలు, అంతర్జాతీయంగా వాణిజ్య యుద్ధమేఘాలు కమ్ముకుంటుండటంతో దేశీయ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీలు 14 శాతం వరకు నష్టపోయాయి. గతేడాది సెప్టెంబర్ 27న సెన్సెక్స్ 85,978.25 పాయింట్లకు, నిఫ్టీ 26,277.35 పాయింట్ల రికార్డు స్థాయికి చేరుకున్నది. అప్పటి నుంచి ఇప్పటి వరకు సెన్సెక్స్ 11,376.13 పాయింట్లు లేదా 13.23 శాతం, నిఫ్టీ 3,729.80 పాయింట్లు లేదా 14.19 శాతం చొప్పున పతనం చెందాయి. సూచీలు పతనం చెందడంతో లక్షల కోట్ల సంపదను మదుపరులు కోల్పోయారు. మరోవైపు, దేశీయ ఎగుమతులపైన కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లను విధించడానికి సిద్ధమవుతుండటం కూడా సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు ఎఫ్ఐఐలు దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి లక్ష కోట్ల రూపాయలను తరలించుకుపోయారు.

## ప్యూర్ ఈవీ వినియోగదారులకు గుడ్‌న్యూస్.. భారీ క్యాష్‌బ్యాక్ ఆఫర్లు



భారతదేశపు ఎలక్ట్రిక ద్విచక్ర వాహనాల తయారీ దిగ్గజాల్లో ఒకటైన ప్యూర్ ఈవీ..తమ విలువైన కస్టమర్ల కోసం గొప్ప ఆఫర్‌తో ముందుకు వచ్చింది. 'ప్యూర్ పర్ఫెక్ట్ 10' అనే రిఫరల్ ప్రోగ్రాంను ఆవిష్కరించింది. ఇందులో వినియోగదారులను ఆకట్టుకునే క్యాష్‌బ్యాక్ ఆఫర్లు కూడా ఉన్నాయి.శివరాత్రి, హెూలీ, ఉగాది, రంజాన్ సహా పండుగల సీజన్ నేపథ్యంలో వినియోగదారులకు మరింత చేరవయ్యేందుకు దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ ఆఫర్ ఎంతగానో దోహదపడనుంది.

**ఆఫర్ మార్చి 31 వరకు అందుబాటులో..**

ఈ ప్యూర్ పర్ఫెక్ట్ 10 రిఫరల్ ప్రోగ్రాం అనేది ప్రస్తుత ప్యూర్ ఎలక్ట్రిక్ వాహనాల వినియోగదారులందరికీ, 2025 మార్చి 31లోగా ప్యూర్ ఈవీ వాహనాన్ని కొనుగోలు చేసే కొత్త కస్టమర్లకు వర్తించనుంది. అలాగే ఆయా ఔట్‌లెట్స్‌లో స్టాక్స్ ఉండేంతవరకు కూడా ఆఫర్ వర్తించనున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ స్కీము కింద ప్యూర్ ఈవీ స్కూటర్‌ను కొనుగోలు చేసేలా తమ స్నేహితులు, కుటుంబ సభ్యులను రిఫర్ చేసే కస్టమర్లు రూ. 40,000 వరకు క్యాష్‌బ్యాక్ రివార్డులు పొందవచ్చని కూడా వెల్లడించింది.

**రూ.4 వేల క్యాష్‌బ్యాక్ వోచర్లు:**

ప్రస్తుత, కొత్త ప్యూర్ ఈవీ వినియోగదారులకు వారి రిజిస్టర్డ్ వాట్సాప్ నంబరుపై 10 రిఫరల్ కోడ్‌లు వస్తాయి. రిఫర్ చేసిన వారు ప్యూర్ ఈవీ ని కొనుగోలు చేస్తే అలాంటి ప్రతి లావాదేవీకి గాను రిఫరర్‌కి రూ.4,000 క్యాష్‌బ్యాక్ వోచర్‌లు లభించనున్నాయి. అయితే ఒక్కో రిఫరర్ గరిష్టంగా పది మంది వరకు కొత్త కొనుగోలుదార్లకు ఇది వర్తిస్తుంది.

**ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు..**

పర్యావరణహిత మొబిలిటీ లక్ష్య సాధనకు దోహదపడుతూనే రిఫరల్స్ ఇవ్వడం ద్వారా ఆకర్షణీయమైన క్యాష్‌బ్యాక్ ఇన్సెంటివ్‌లతో ప్రయోజనం కూడా పొందవచ్చని ప్యూర్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో రోహిత్ వదేరా తెలిపారు. భారతదేశ వ్యాప్తంగా ఈవీల వినియోగాన్ని మరింతగా ప్రోత్సహించగలదని ఆశిస్తున్నామని అన్నారు.

## మరింత కట్టుదిట్టంగా ఈక్విటీ డెరివేటివ్స్:సెబీ

న్యూఢిల్లీ: ఈక్విటీ డెరివేటివ్స్‌లో ట్రేడింగ్‌ను మరింత కట్టుదిట్టం చేయాలని మార్కెట్ నియంత్రణ మండలి సెబీ భావిస్తోంది. ఇందుకోసం కొన్ని ప్రతిపాదనలతో ఒక చర్చా పత్రం విడుదల చేసింది. ఈ చర్చా పత్రంపై సంబంధిత వర్గాలు వచ్చే నెల 17వ తేదీలోగా తమ సూచనలు, అభిప్రాయాలు తెలియజేయాలని కోరింది. ఎఫ్ అండ్ ఓ, ఓపెన్ ఇంట్రెస్ట్ (ఓఐ) విభాగాల్లో ట్రేడింగ్ సామర్థ్యం, వెసులుబాటు పెంచడం, రియల్ టైమ్ సమాచారం ఆధారంగా ఎప్పటికప్పుడు నష్ట భయ (రిస్క్) పర్యవేక్షణను మరింత పటిష్ఠం చేసే కృషిలో భాగంగా సెబీ ఈ చర్చా పత్రం విడుదల చేసింది. ఈ ప్రతిపాదనలు అమల్లోకి వస్తే ఎఫ్ అండ్ ఓ, ఓఐ పొజిషన్లపై మదుపరులు రియల్ టైమ్ సమాచారం ఆధారంగా సరైన నిర్ణయాలు తీసుకోగలుగుతారు. దీనికి తోడు నష్టభయాలను సమర్థవంతంగా నిర్వహించుకోవడంతో పాటు మేలైన నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.




# స్పోర్ట్స్

## వన్డే ర్యాంకింగ్స్‌లో మళ్లీ టాప్-5లోకి విరాట్.. అగ్రస్థానంలోనే గిల్




ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ఇంటర్నేషనల్ ర్యాంకింగ్స్‌లో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తిరిగి టాప్-5కి చేరుకున్నాడు. ఇప్పటిదాకా ఆరోస్థానంలో ఉన్న కోహ్లీ.. ఒక స్థానం మెరుగుపరుచుకుని ఐదో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఇక శుభ్‌మాన్ గిల్ బాబర్ అజామ్ , రోహిత్ శర్మ , హెన్రిచ్ క్లాసెన్ వరుసగా మొదటి నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. శుభ్‌మాన్ గిల్ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. అంతేగాక రెండో స్థానంలో ఉన్న అజామ్‌కు, తనకు మధ్య పాయింట్ల గ్యాప్‌ను పెంచాడు.గతంలో గిల్‌కు, అజామ్‌కు 23 పాయింట్ల గ్యాప్ ఉండగా.. ఇప్పుడు ఆ గ్యాప్ 47 పాయింట్లకు పెరిగింది. ఇక భారత మరో యంగ్? క్రికెటర్ శ్రేయస్ అయ్యర్ 9వ ర్యాంకులోనే కొనసాగుతుండగా.. కేఎల్ రాహుల్ రెండు స్థానాలు మెరుగై 15వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. మరోవైపు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో శ్రీలంక స్టార్? స్పిన్నర్ మహీశ్ తీక్షణ టాప్?పొజిషన్‌లో ఉన్నాడు. ఆ తర్వాత స్థానాల్లో రషీద్ ఖాన్, కుల్దీప్ యాదవ్ ఉన్నారు. అయితే గాయం నుంచి కోలుకుని ఇప్పుడిప్పుడే జట్టులో రాణిస్తున్న టీమిండియా స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్ మాత్రం రెండు స్థానాలు దిగజారి 12వ ర్యాంకుకు పడిపోయాడు. షమీ ఒక స్థానం మెరుగై 14వ ర్యాంకుకు చేరాడు. ఇదిలావుంటే ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో టాప్-10లో ఈ సారి ఎలాంటి మార్పులు లేవు. అఫ్గానిస్థాన్ స్టార్ క్రికెటర్ మహ్మద్ నబీ టాప్ పొజిషన్‌లో ఉండగా.. భారత ఆటగాడు రవీంద్ర జడేజా 9వ ర్యాంకులో కొనసాగుతున్నాడు. న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ మైకేల్ బ్రాస్‌వెల్ ఏకంగా 26 స్థానాలు ఎగబాకి 11వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. కాగా భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. కొంతకాలంగా తనపై వస్తున్న విమర్శలకు తాజా శతకంతో సమాధానమిచ్చాడు. విరాట్‌కు ఇది వన్డేల్లో 52వ సెంచరీ కాగా.. ఓవరాల్‌గా 82వ సెంచరీ. అత్యధిక సెంచరీల జాబితాలో కోహ్లీ కంటే ముందు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ (100 సెంచరీలు) ఉన్నాడు.

## పరువు కోసం పాక్, బంగ్లా ఆఖరి పోరు




సుమారు మూడు దశాబ్దాల తర్వాత ఐసీసీ ట్రోఫీకి ఆతిథ్యమిస్తూ కనీసం గ్రూప్ దశ కూడా దాటకుండా వైదొలిగిన పాకిస్థాన్.. గురువారం రావల్పిండి వేదికగా ఈ టోర్నీలో తమ ఆఖరి మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌తో ఆడనుంది. పాక్‌తో పాటు వరుసగా రెండు మ్యాచ్‌లు ఓడిన బంగ్లా కూడా టోర్నీ నుంచి వైదొలిగిన విషయం విదితమే.సొంతగడ్డపై అభిమానుల అసంతృప్తులు, మాజీ క్రికెటర్ల విమర్శలతో సతమతమవుతున్న రిజ్వాన్ సేన.. ఈ మ్యాచ్‌లో అయినా గెలిచి పరువు దక్కించుకోవాలని భావిస్తోంది. తమ నెమ్మదైన బ్యాటింగ్ తీరుతో తీవ్ర విమర్శల పాలవుతున్న బాబర్, రిజ్వాన్ నేటి మ్యాచ్‌లో ఎలా ఆడతారనేది ఆసక్తికరం.

## డానిష్ శతకం.. నిలకడగా ఆడుతున్న విదర్భ



కేరళతో నాగ్‌పూర్ వేదికగా జరుగుతున్న రంజీ ట్రోఫీ ఫైనల్‌లో తొలిరోజు విదర్భను ఆ జట్టు యువ బ్యాటర్ డానిష్ మలేవర్ (259 బంతుల్లో 138 నాటౌట్, 14 ఫోర్లు, 2 సిక్సర్లు) అజేయ శతకంతో ఆదుకున్నాడు. డానిష్‌తో పాటు సీనియర్ బ్యాటర్ కరుణ్ నాయర్ (86) రాణించడంతో తొలిరోజు ఆట ముగిసే సమయానికి విదర్భ 4 వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది.ఒకదశలో 24 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయిన ఆ జట్టును డానిష్, కరుణ్ పోరాటం నిలబెట్టింది. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు 215 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పారు. ముఖ్యంగా 21 ఏండ్ల డానిష్.. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి కరుణ్ నాయర్‌తో మూడు సెషన్ల పాటు కేరళ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. అతడికి ఫస్ట్‌క్లాస్ కెరీర్‌లో ఇది రెండో శతకం కావడం విశేషం. ఆట ముగిసే సమయానికి డానిష్‌తో పాటు యశ్ ఠాకూర్ (5 నాటౌట్) క్రీజులో ఉన్నారు. కేరళ బౌలర్లు ఆరంభంలోనే మ్యాచ్‌పై చిక్కిన పట్టును కొనసాగించలేకపోయారు.

## తెలంగాణకు రజతం



హర్యానాలోని భివాని వేదికగా ఈనెల 23-26 మధ్య జరిగిన 37వ జూనియర్ నేషనల్ నెట్‌బాల్ చాంపియన్‌షిప్ బాయ్స్ అండ్ గర్ల్స్ 2024-25 పోటీలలో తెలంగాణ రజతం సాధించింది.బాలికల విభాగంలో కేరళ జట్టు స్వర్ణం దక్కించుకోగా తెలంగాణ నెట్‌బాల్ టీమ్ సిల్వర్ గెలిచింది. హర్యానా మూడో స్థానంలో నిలిచింది.

# యాక్టింగే తన ఫస్ట్ లవ్ : సమంత



తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. అయితే, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు లాంగ్ బ్రేక్ ఇచ్చింది. ఇంతలోనే తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించడం.. తన మాజీ భర్త రెండో పెళ్లి చేసుకోవడం సామ్‌ను తీవ్రంగా బాధించాయి. వీటన్నింటి నుంచి తేరుకుని ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారింది. వరుణ్ ధావన్‌తో కలిసి 'సిటాడెల్ : హనీ బన్నీ' వెబ్‌సిరీస్‌లో మెరిసిన సమంత.. ప్రస్తుతం రాజ్ అండ్ డీకే తెరకెక్కిస్తున్న వెబ్ సిరీస్ 'రక్త్ బ్రహ్మాండ్' షూట్‌లో జాయిన్ అయింది. ఈ నేపథ్యంలో కొంతకాలం విరామం తర్వాత మళ్లీ సినిమాల్లోకి రావడం పట్ల సమంత స్పందించారు. ఇకపై విరామం తీసుకోనని ప్రకటించారు. యాక్టింగ్ తన ఫస్ట్ లవ్ అని పేర్కొన్నారు. 'సినిమాలు నా మొదటి ప్రేమ. నేను ఇకపై నటనకు విరామం తీసుకోను. ఇప్పటికే చాలా గ్యాప్ ఇచ్చాను. తిరిగి మీ సామ్ మీ ముందుకు వరుస చిత్రాలతో వస్తుంది' అని ప్రకటించింది. ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్' పూర్తి చేసే పనిలో ఉన్నట్లు తెలిపింది. ఆ తర్వాత మరో చిత్రం కూడా రెండు నెలల్లో సెట్స్ మీదకు వెళ్తుందని పేర్కొంది. కాగా, విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.




# త్వరలో తెలుగులో ఛావా

బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ నటించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రం ఛావా. ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించగా.. మడాక్ ఫిల్మ్స్ పతాకం పై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా వచ్చింది. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లు నమోదు చేస్తుంది. ఇప్పటికే రూ.370 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.400 కోట్ల మార్క్‌కి దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా ఒక హిందీలోనే విడుదల కావడంతో వేరే భాషలో చూద్దామనుకున్న ప్రేక్షకులకు నిరాశ ఎదురైన విషయం తెలిసిందే. మరోవైపు ఈ సినిమాను తెలుగు వెర్షన్‌లో విడుదల చేయాలని కూడా పెద్ద ఎత్తున్న డిమాండ్ వచ్చింది. దీంతో చిత్రయూనిట్ దిగివచ్చి తెలుగులో విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రముఖ టాలీవుడ్ బ్యానర్ గీతా ఆర్ట్స్ ఈ సినిమాను మార్చి 07న తెలుగులో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా తెలుగు వెర్షన్‌కి డబ్బింగ్ పనులు జరుగుతుండగా.. త్వరలోనే మూవీ నుంచి అధికారిక ప్రకటన వెల్లడించనున్నట్లు సమాచారం. ఈ సినిమాలో విక్కీ కౌశల్ పాత్రకి తెలుగు అగ్ర హీరోతో డబ్బింగ్ చెప్పిస్తున్నట్లు సమాచారం.

# ప్రభాస్ ప్రశాంత్ వర్మ కాంబోలో పాన్ ఇండియా సినిమా



హనుమాన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ ప్రస్తుతం 'జై హనుమాన్' సినిమాను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఇదే కాకుండా నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞతో ఒక సినిమా.. అలాగే ఇండియన్ ఫస్ట్ సూపర్ వుమెన్ ప్రాజెక్ట్ మహాకాళి అనే ప్రాజెక్ట్‌లను చేయబోతున్నాడు ప్రశాంత్ వర్మ. అయితే ఈ మూడు సినిమాలు కాకుండా తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి తాజాగా మరో సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ప్రశాంత్ వర్మ ఒక సినిమా చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఈ సినిమా రానుండగా.. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి స్క్రిప్ట్ సనులు జరుగుతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ ప్రాజెక్ట్ కోసం త్వరలోనే ప్రభాస్ లుక్ టెస్ట్‌లో పాల్గొననున్నారని సమాచారం. ఇక ఈ సినిమాను కన్నడ టాప్ బ్యానర్ హొంబలే ఫిలిమ్స్ నిర్మించబోతున్నట్లు టాక్. మైథలాజికల్ మూవీగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆయన పక్కన లేకపోతే కష్టంగా ఉంది

అతి తక్కువ సమయంలో టాలీవుడ్ అగ్ర కథానాయికగా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్, స్టార్ హీరోలు అందరితోనూ ఆమె యాక్ట్ చేసింది. జాకీ భగ్నానీతో పెళ్లి తర్వాత పూర్తిగా ముంబై మకాం మార్చేసింది. గతేడాది ఫిబ్రవరి 21న జాకీతో ఆమె పెళ్లి జరిగింది. ప్రేమ వివాహంతో ఒకటైన ఈ జంట ఇటీవలే తమ మొదటి వివాహ వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకున్నారు. అయితే షూటింగ్ సమయంలో తన భర్తను చాలా మిస్ అవుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. సినిమా షూటింగ్ సమయంలో మా ఆయనను బాగా మిస్ అవుతున్నట్టు అనిపిస్తుంటుంది. అయన పక్కన లేకపోతే చాలా కష్టంగా ఉంది. ఆ సమయంలో అతనికి దూరంగా ఉన్నాను అనే ఫీల్‌ను పోగొట్టుకోవడానికి ఆయన స్వెట్ షర్ట్స్‌ను ధరిస్తున్నాను" అంటూ చెప్పుకొచ్చింది. ఓ సెల్ఫీ ఫొటోను పంచుకుంది రకుల్. అందులో ఆమె 'జేబీ' అనే పేరుతో భర్త పేరును సూచించే హుడి ధరించి ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఇటీవల మేరే హస్బెండ్ కే బీవీ' సినిమాతో బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకొచ్చింది రకుల్. తదుపరి ఆమె చేతిలో ఇండియన్ 3, దేదే ప్యార్ దే 2 చిత్రాలున్నాయి. తెలుగులో అయితే ఆమె సైన్ చేసిన సినిమా ఒకటీ లేదు.



# 16 ఏళ్ల వయసులోనే ఆ రికార్డ్ సృష్టించిన త్రిష..

ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద వరుస సినిమాలతో దూసుకుపోతున్న హీరోయిన్ త్రిష. 41 ఏళ్ల వయసులోనూ కుర్రహీరోయిన్లకు గట్టిపోటీ ఇస్తుంది. ఇటీవలే అజిత్ జోడిగా విడాముయార్చి సినిమాతో అలరించిన త్రిష.. ఇప్పుడు చిరు సరసన విశ్వంభర చిత్రంలో నటిస్తుంది.చెన్నైలో జన్మించిన త్రిష.. చిన్నవయసులోనే మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. 1999లో నటుడు ప్రశాంత్ నటించి జోడి చిత్రంలో చిన్న పాత్రతో తన సినీప్రయాణం స్టార్ట్ చేసింది. ఇందులో హీరోయిన్ సిమ్రాన్ స్నేహితురాలిగా కనిపించింది.ఆ తర్వాత దాదాపు మూడేళ్లకు కథానాయికగా త్రిషకు అవకాశాలు వచ్చాయి. 2002లో మౌనం పెసియాతే సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఆ తర్వాత తెలుగు, తమిళంలో భాషలలో వరుస ఆఫర్స్ అందుకుంది25 ఏళ్ల సినీప్రయాణంలో త్రిష ఎన్నో చిత్రాల్లో నటించి స్టార్ డమ్ సంపాదించుకుంది. కొన్నాళ్లపాటు ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఈ అమ్మడు జోరు కొనసాగిస్తుంది. ఈ ఏడాది ఆమె చేతిలో ఏకంగా 5 సినిమాలు ఉన్నాయి.అయితే త్రిష 1999 సెప్టెంబర్ 30న జరిగిన మిస్ చెన్నై పోటీలో పాల్గొని విజేతగా నిలిచింది. అప్పుడు ఆమె వయసు కేవలం 16 సంవత్సరాలు మాత్రమే. చిన్న వయసులోనే మిస్ చెన్నైగా నిలిచి అరుదైన రికార్డ్ సృష్టించింది త్రిష



Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492